




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 218, పేజీలు - 08

బుధవారం, జనవరి 21, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







# దావోస్‌లో తెలంగాణ భారీ విజయం

## 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో యూఏఈ పెట్టుబడులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఈ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సదస్సులో భాగంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం ఆయన కీలక భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి రాష్ట్రంలో చేపట్టనున్న భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ముఖ్యంగా భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి దిశను వివరిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ను యూఏఈ మంత్రికి వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్?పై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఈ నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఈ నగరంలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాసాలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే మారుబేని, సెమ్‌కార్ప్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వాములుగా ఉన్నాయని, తాజాగా రిలయన్స్ గ్రూప్ వంతారాతో కలిసి ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వెల్లడించారు. తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుకు యూఏఈ ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగేందుకు రెండు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే యూఏఈ ఫుడ్ క్లస్టర్?తో కలిసి తెలంగాణ గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే అవకాశాలపై కూడా చర్చించామని చెప్పారు.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

తెలంగాణ రైజింగ్ 2047

2లో..

### ఆయనే నా బాస్..

# నేను కేవలం కార్యకర్తను

## - జాతీయాధ్యక్షుడిగా నితిన్ నవీన్ ప్రమాణం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బీజేపీ నూతన జాతీయాధ్యక్షుడిగా బీహార్?కు చెందిన నితిన్ నవీన్ మంగళవారం(జనవరి 20) బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలో ప్రధాన నరేంద్ర మోదీ నూతన అధ్యక్షుడిని కొనియాడుతూ చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బిజెపి చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన (45 ఏళ్లు) అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నవీన్?ను ప్రధాని మోదీ హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ క్రమశిక్షణను, నూతన

2లో..

### సిట్ నన్ను ప్రశ్నించడం కాదు..

# నేను సిట్ ను ప్రశ్నలు అడిగిన

## సిట్ విచారణకు హాజరైన హరీశ్ రావు

- ఫోన్ ట్యాపింగ్‌కు నాకు సంబంధమేంటి?
- విచారణ వీడియోను బయటపెట్టాలని డిమాండ్
- రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యేక విచారణ బృందం (సిట్) ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు ఇవాళ హాజరయ్యారు. సుమారు 7 గంటల పాటు సాగిన ఈ విచారణ అనంతరం ఆయన నేరుగా తెలంగాణ భవన్‌కు చేరుకుని మీడియాతో మాట్లాడారు. తనపై జరుగుతున్న ఈ విచారణ అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్?తో చేస్తున్న కక్ష సాధింపు చర్యేనని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిదికి సంబంధించిన రూ. వేల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టినందుకే, తనను ఏదో ఒక కేసులో ఇరికించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి నిజాయతీపరుడైతే బొగ్గు స్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దానికి సంబంధించిన అన్ని ఆధారాలు తాము జడ్జికి సమర్పిస్తామని ఆయన సవాల్ విసిరారు. మంత్రుల మధ్య వాటాల పంపకాలపై

2లో..

### బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు

# వసూలు చేయవద్దు

## - హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపైన కఠిన చర్యలు తీసుకోమని ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేస్తూ చలాన్ల చెల్లింపులో రాయితీలు ఉండవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు ట్రాఫిక్ ఈ చలాన్ లను ఆటో డెబిట్ చేసే ప్రతిపాదనను కూడా సీఎం రేవంత్ రెడ్డి చేయడం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విమర్శలకు కారణమైంది.

### వాహనదారులకు భారీ ఊరట కల్పించిన హైకోర్టు


ఇదే సమయంలో తాజాగా వాహనదారులకు రాష్ట్ర హైకోర్టు భారీ ఊరట కల్పించింది. పెండింగ్ చలాన్ల వసూలు విషయంలో కీలక తీర్పును వెల్లడించింది. న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్

2లో..

### పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను

# మించిన గమ్యస్థానం లేదు

## - దావోస్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ - ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని, అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్?లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ

2లో..

### స్కిల్స్ ఉన్నాయి..

# కానీ సంతృప్తి లేదు

## - భారత ఉద్యోగులపై సర్వేలో కీలక విషయాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్‌లోని ఉద్యోగుల్లో ఓ ఆసక్తికరమైన వైరుధ్యం కనిపిస్తోంది. దాదాపు 95 శాతం మంది తమ నైపుణ్యాలపై పూర్తి విశ్వాసంతో ఉన్నప్పటికీ, కేవలం 64 శాతం మంది మాత్రమే తమ ఉద్యోగంతో సంతృప్తిగా ఉన్నట్లు మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా ఇవాళ విడుదల చేసిన

2లో..

# పుర పోరులో జాగృతి.?

- పార్టీ పెట్టకముందే మున్సిపల్ ఎన్నికల బరిలో కవిత
- పోటీలో తెలంగాణ జాగృతి నేతలు.



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బరిలోకి దిగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో త్వరలో

2లో..

### దావోస్ నుంచి

# లోకేష్ లక్ష కోట్ల న్యూస్

## - విశాఖ, సీమకు పండగే




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో పెట్టుబడుల ఆకర్షణ కోసం దావోస్ పర్యటనకు వెళ్లిన ఐటీ మంత్రి నారా లోకేష్ అక్కడి నుంచి బిగ్ న్యూస్ చెప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఐటీ రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖతో పాటు పారిశ్రామిక హబ్ గా మారుతున్న రాయలసీమకు సైతం ఒకేసారి లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టే ఒప్పందంపై కీలక ప్రకటన చేశారు. ఈ మేరకు ఆరచవతీతీచంజడ్ గ్రూప్ తో ఒప్పందంపై ఇరువురూ సంయుక్త ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీఎత్తున మిశ్రమ-వినియోగం, డిజిటల్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఐటీ మంత్రి నారా లోకేష్ ఆర్?ఎంజెడ్ గ్రూప్ ఛైర్మన్ మనోజ్ మెండాతో భేటీ అయ్యారు. సమతుల్య ప్రాంతీయ వృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంతో

2లో..

### మేధస్సే సమస్య

# మేధస్సే పరిష్కారం

## ప్రపంచ ఆర్థిక వేదికపై తెలంగాణ సీఎం కీలక కామెంట్స్



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ బిల్డింగ్ కాంపిటీటివ్‌నెస్ అంశంపై మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించి తెలంగాణలో పౌర సేవలను మరింత సమర్థవంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా వంటి సబ్సిడీల ట్రాకింగ్ నుంచి మొదలుకుని ఆస్తి పన్ను వసూళ్లు, మహిళలకు అందించే సంక్షేమ పథకాల అమలు, పట్టణ మున్సిపల్

2లో..



### ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్

# సిద్ధం చేయండి

## - అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

2లో..

# దావోస్‌లో తెలంగాణ భారీ విజయం

విజన్‌ను అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీకి వివరించిన సీఎం 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విజన్‌తో ప్రభావితమైన యూఏఈ మంత్రి, ప్రాజెక్టు అమలును వేగవంతం చేసేందుకు ఇరు ప్రభుత్వాల అధికారులతో కూడిన ఒక జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటును ప్రతిపాదించారు. కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా యూఏఈ ఫుడ్ క్లస్టర్, తెలంగాణ అగ్రి–ఎకానమీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి కూడా యూఏఈ ఆసక్తి కనబరిచింది. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరియు వ్యవసాయ రంగం మరింత బలోపేతం కానున్నాయి. ఈ కీలక సమావేశంలో తెలంగాణ తరఫున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దావోస్ వేదికగా జరిగిన ఈ భేటీ, తెలంగాణకు అంతర్జాతీయ పెట్టుబడులు, ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలకు బలమైన పునాది వేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఆయనే నా బాస్..నేను కేవలం కార్యకర్తను

నాయకత్వంపై తనకున్న నమ్మకాన్ని చాటుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### నితిన్ నవీన్ నా బాస్: ప్రధాని మోదీ

"పార్టీ విషయానికి వస్తే నితిన్ నవీన్ నా బాస్, నేను కేవలం ఒక పార్టీ కార్యకర్తను మాత్రమే" అని ప్రధాని ప్రకటించారు. ఇది పార్టీలో పదవి కంటే సంస్థాగత గౌరవమే ముఖ్యమని చాటిచెప్పింది. నితిన్ నవీన్?ను మోదీ ఒక 'మిల్లేనియల్' నాయకుడిగా అభివర్ణించారు. రేడియో ద్వారా సమాచారం విన్న తరం నుంచి నేడు కృత్రిమ మేధస్సు ను వినియోగిస్తున్న తరం వరకు జరిగిన సామాజిక, సాంకేతిక మార్పులను ఆయన ప్రత్యక్షంగా చూశారని కొనియాడారు. యువ ఉత్సాహంతో పాటు సుదీర్ఘ సంస్థాగత అనుభవం ఉన్న నితిన్ నవీన్ నాయకత్వం పార్టీ కార్యకర్తలందరికీ గొప్ప మేలు చేస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

### బీజేపీ ఒక సంస్కృతి, ఒక కుటుంబం

బీజేపీ అనేది కేవలం ఒక పార్టీ మాత్రమే కాదని, అది ఒక సంస్కృతి, కుటుంబమని ప్రధాని పేర్కొన్నారు. ఇక్కడ అధ్యక్షులు మారినా లక్ష్యాలు మారవని, ప్రాంతీయ ఆకాంక్షలకు జాతీయ వేదికను కల్పించడంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## సిట్ నన్ను ప్రశ్నించడం కాదు..

# నేను సిట్ ను ప్రశ్నలు అడిగిన

జరుగుతున్న అంతర్గత గొడవలను కప్పిపుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్లించేందుకు తనను విచారణకు పిలిచారని ఆయన విమర్శించారు. విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నల కంటే.. తానే వారిని ఎక్కువ ప్రశ్నలు అడిగినట్లు హరీశ్?రావు వెల్లడించారు. 'నేను చట్టాన్ని గౌరవించే వ్యక్తిని, అందుకే విచారణకు హాజరయ్యాను. కానీ ప్రభుత్వం మీడియాకు తప్పుడు లీకులు ఇచ్చే అవకాశం ఉంది. అందుకే నా విచారణకు సంబంధించిన పూర్తి వీడియోను బయటపెట్టాలి' అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన కాలంలో తాను హోంమంత్రిగా లేనని, తనకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అప్పటి డీజీపీ మహేందర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డిలను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని అధికారులకు సూచించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా గాలికొదిలేసిందని.. ప్రస్తుతం రాష్ట్రంలో 'దండుపాళ్యం ముఠా' లాగా దోపిడీ సాగుతోందని హరీశ్?రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇస్తున్న నోటీసులు వారి పతనాన్ని వేగవంతం చేస్తాయని త్వరలోనే ప్రజలు ఈ పాలనపై తిరగబడతారని హెచ్చరించారు. మొత్తానికి హరీశ్‌రావు విచారణతో తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం పతాక స్థాయికి చేరింది.

# బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

పైన విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఈ కీలక ఆదేశాలను జారీ చేసింది. రోడ్లపైన పోలీసులు బలవంతపు చలాన్ల వసూళ్లను చేయరాదని, వాహనాల కీలు లాక్కోవడాన్ని హైకోర్టు నిషేధించింది.

### ట్రాఫిక్ పోలీసుల చలాన్ల వసూళ్ళపై ఫిర్యాదులతో హైకోర్టు కీలక తీర్పు

బకాయిలను కచ్చితంగా చట్టపరమైన పద్ధతిలోనే వసూలు చేసుకోవాలని స్పష్టం చేసింది. చలాన్ల పేరుతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో వారిపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో న్యాయస్థానం కీలక ఆదేశాలను ఇచ్చింది. ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు చేపట్టిన సమయంలో బలవంతంగా చలాన్లు వసూలు చేయడం, వాహనాల కీలను లాక్కోవడం, వాహనాలను అక్కడే నిలిపి ట్రాఫిక్ ఆటంకం కలిగించడం వంటి వాటిపైన ఫిర్యాదులతో హైకోర్టు ఈ కీలకతీర్పును ఇచ్చింది.

### బలవంతంగా వసూళ్లు చేయరాదన్న హైకోర్టు

బలవంతంగా చలాన్లు వసూలు చేయకూడదని పేర్కొంది. రోడ్లపైన ట్రాఫిక్ నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదని వెల్లడించింది. పోలీసుల విధులు నిబంధనలను పర్యవేక్షించడమేనని, వసూళ్ల కోసం వాహనదారులను వేధించడం చట్ట విరుద్ధమని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వాహనదారులు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే చలాన్లు తీసుకోవాలని, బలవంతంగా చెల్లించేలా చేయకూడదని హైకోర్టు స్పష్టం చేసింది.

### కోర్టు నుండి నోటీసులు పంపాలని సూచించిన హైకోర్టు

ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్ల వసూళ్లకు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి కానీ, బలవంతపు వసూళ్లు చేయడం మంచిది కాదని పేర్కొంది. చట్టబద్ధంగా కోర్టు నుంచి నోటీసులు పంపాలని ఆదేశించింది. నేరుగా రోడ్ల పైన వసూళ్లు చేయడం సరికాదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది.

# దావోస్ నుంచి లోకేష్ లక్ష కోట్ల న్యూస్

రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ అభివృద్ధి, అలాగే విశాఖపట్నంలో తర్వాతి తరం మిశ్రమ–వినియోగ, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా మార్చే ప్రణాళికను ప్రకటించారు.సుమారు 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల వరకు సంభావ్య అంతర్నిర్మిత విస్తీర్ణంతో విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఫేజ్–1 ఐటీ పార్క్?లో జీసీసీ పార్క్?ను అభివృద్ధి చేయాలని ఆరచవతీతీచంజడ్ గ్రూప్ ప్రతిపాదించింది. అలాగే నగరంలో దశలవారీగా 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్?స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్?ను కూడా గ్రూప్ ప్లాన్ చేస్తోంది. దీనికి సుమారు 500 నుండి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ తదుపరి తరం డిజిటల్, ఏఐ అవసరాలకు పనికొస్తుంది. అలాగే రాయలసీమలోని టేకులోడులో , ఆర్?ఎంజెడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాలలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్?ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రాంతంలో పారిశ్రామిక తయారీ, గిడ్డంగులు, లాజిస్టిక్స్ కార్యకలాపాలను ప్లాన్ చేస్తోంది. ఈ ప్రాజెక్టుల కోసం వచ్చే ఐదారేళ్లలో సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించారు. ఇందులో ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రంగాలలో సుమారు లక్ష మందికి ఉపాధి లభించనుంది.

# మేధస్సే సమస్య మేధస్సే పరిష్కారం

సమస్యల పరిష్కారం వరకు అనేక రంగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా ఉంటే మరోవైపు అదే పరిష్కారంగా మారుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఏఐని సరైన దిశలో వినియోగిస్తే పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. అధునాతన ఏఐ యుగంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండలేవని, ముందస్తు చర్యలు తీసుకోవడం, వేగంగా నిర్ణయాలు అమలు చేయడమే కీలకమని ఏఐ ప్రభావం గురించి రేవంత్ అన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ముఖ్యమంత్రి వివరిస్తూ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారిందని, అన్ని రంగాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా ఉండాలంటే మేధోవంతమైన వ్యవస్థలను నిర్మించాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సదస్సులో స్మార్ట్ ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్ సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై చర్చించారు.

# ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

మంగళవారం సచివాలయంలో '50% గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# స్కిల్స్ ఉన్నాయి.. కానీ సంతృప్తి లేదు

నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా 1,000 మందికి పైగా ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు.నివేదిక ప్రకారం తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించగలమనే నమ్మకం 95 శాతం మందిలో ఉంది. కెరీర్ డెవలప్‌మెంట్ అవకాశాలు ఉన్నాయని 90 శాతం, ప్రమోషన్లు వస్తాయని 84 శాతం, ఏఐ టెక్నాలజీని వాడటంలో నమ్మకంగా ఉన్నామని 90 శాతం మంది తెలిపారు. అయితే, ఈ ఆత్మవిశ్వాసం వారిలో ఉద్యోగ సంతృప్తిని పెంచడం లేదని నివేదిక స్పష్టం చేసింది. సుమారు 53 శాతం మంది రోజూ తీవ్రమైన లేదా ఒక మోస్తరు ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తేలింది. మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా, మిడిల్ ఈస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి మాట్లాడుతూ.. "అధిక పనిభారం, ఎక్కువ పని గంటల కారణంగా 75 శాతం మంది బర్న్?అవుట్‌కు గురవుతున్నారు. చాలామంది కొత్త అవకాశాల కోసం చూస్తున్నప్పటికీ, దాదాపు సగం మంది భద్రత కోసం ఉన్న ఉద్యోగాన్నే అంటిపెట్టుకుని ఉంటున్నారు" అని వివరించారు. బ్లూ–కాలర్ వర్కర్లలో (68 శాతం) శ్రేయస్సు తక్కువగా ఉండగా, జెన్–జెడ్ మహిళలు (64 శాతం) అత్యధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వైట్–కాలర్, సీనియర్ మేనేజర్లు తమ పనిలో సంతృప్తి పొందుతున్నప్పటికీ, వారే అత్యంత ఒత్తిడికి గురవుతున్న గ్రూపులుగా ఉన్నారని తేలింది. రంగాల వారీగా చూస్తే, ఎనర్జీ, యుటిలిటీస్ రంగంలో ఉద్యోగుల శ్రేయస్సు (72 శాతం) అత్యల్పంగా ఉంది. హెల్త్?కేర్ (52 శాతం), ఫైనాన్షియల్స్ (50 శాతం) రంగాల వారు ఉద్యోగ భద్రతపై తక్కువ నమ్మకంతో ఉన్నారు. కేవలం నైపుణ్యాలపై విశ్వాసం ఉంటే సరిపోదని, ఉద్యోగులను నిలుపుకోవాలంటే కంపెనీలు స్పష్టమైన కెరీర్ మార్గాలు, మేనేజర్లపై నమ్మకం, ఉద్యోగుల సంక్షేమంపై పెట్టుబడి పెట్టాలని సందీప్ గులాటి సూచించారు.

# పుర పోరులో జాగృతి

మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం పదవుల్లో 50 శాతాన్ని మహిళలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నేతలు బరిలో దిగుతారని వార్తలు వస్తున్నాయి. ఆశావహులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత భేటీ అయినట్లు సమాచారం. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు ఇతర అంశాలపై కవిత చర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో 20– 30 స్థానాల్లో జాగృతి అభ్యర్థులు బ?రిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కాగా, తెలంగాణ జగృతి అభ్యర్థులు సింహం గుర్తుపై బరిలోకి దిగే అవ?కాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ప్రకటించలేదు. వారు అధికారికంగా వెల్లడిస్తేనే ఈ వార్తలపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే ఎన్నికలకు ముందే ప్రజల్లో గుర్తింపు పొందాలన్న వ్యూహంతోనే కవిత ఇలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని జనసేన పార్టీ ప్రకటించింది. ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని తెలిపింది. సాధ్యమైనన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపింది. ఇప్పుడు జాగృతి కూడా ఇదే విధంగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈసారి జరగనున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. అయితే జనసేన, జాగృతి వల్ల ఎవరి ఓటు బ్యాంకుకు గండిపడుతుంది, ఏ పార్టీపై ప్రభావం చూపిస్తుందని ప్రజల్లో చర్చ మొదలైంది.కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల మార్గదర్శకాలు విడుదల చేసింది. అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాలు, డిపాజిట్ వివరాలు, వ్యయ పరిమితులపై క్లారిటీ ఇచ్చింది. కార్పొరేషన్‌లలో పోటీ చేసే అభ్యర్థులకు రూ. 10 లక్షలు, మున్సిపాలిటీలకు రూ. 5 లక్షల వ్యయ పరిమితి విధించింది. అంతేకాకుండా ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరి చేసింది.

# మెట్ పల్లిలో చైన్ స్నాచింగ్

**– ఆగంతకుల కోసం ముమ్మరంగా పోలీసులు గాలింపు**

**మెట్ పల్లి** పట్టణంలో మంగళవారం ఓ వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాంనగర్ కాలనీలోని చాకిరేవు వద్ద మధ్యాహ్నం బట్టలు ఉతుకుతున్న వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసు ఆగంతకులు లాక్కెళ్లారు. ఈ సమయంలో అక్కడే ఉన్న ఆమె కుమారుడు అడ్డుకునే ప్రయత్నం చేయగా వృద్ధురాలైన తల్లి, కొడుకులపై దుండగులు ఒక్కసారిగా దాడి చేసి వృద్ధురాలు మెడలో నగలను బలవంతంగా లాక్కొని పరాయ్యారు. అగంతకుల దాడిలో వృద్ధురాలికి, ఆమె కొడుకుకు తీవ్రగాయాలయ్యాయి. దింతో వారిని మెట్ పల్లిలోనీ ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు దుండగుల ఆచూకి కోసం విచారణ చేపట్టారు.కాగా గుర్తు తెలియని వ్యక్తుల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు .జిల్లాలో ఎక్కడైన అనుమానస్పదంగా కనిపించే వారి పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరి పట్ల ఏమైనా అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యం ప్రసాద్



**జగిత్యాల** జగిత్యాల జిల్లాలో జరగబోయే ఐదు( 5) మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కౌంటింగ్ హాళ్లు,బ్యారికేడ్లు,భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, స్ట్రాంగ్ రూమ్‌లు, ప్రవేశ?నిష్క్రమణ మార్గాలను వివరంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో జగిత్యాల అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్,, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమాయక మహిళలే లక్ష్యంగా బంగారం దోచుకున్న అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

**– జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,**




**వికారాబాద్** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అమాయక మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి దృష్టి మరల్చి బంగారం దొంగిలిస్తున్న ముగ్గురు పాత నేరస్తుల అంతర్ జిల్లా ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. గత కొన్ని రోజులుగా ధారూర్, వికారాబాద్ టౌన్, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలను మోసం చేసి బంగారం దోచుకున్న వరుస ఘటనలు చోటుచేసుకోవడంతో, ఈ కేసులను ఎస్పీ సీరియస్గా తీసుకుని నిందితులను తక్షణమే పట్టుకోవాలని జిల్లా సిసిఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. సీసీటీవీ ఫుటేజీలు, టెక్నికల్ ఆధారాలు, నేరం జరిగిన తీరును లోతుగా విశ్లేషించి పక్కా సమాచారంతో ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వేముల లక్ష్మి. చెల్ల నర్సమ్మ, బండారి అనిత నిందితుల పై వికారాబాద్ జిల్లాతో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్, కోస్గి, నరసన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనూ కేసులు ఉన్నట్లు, అలాగే గతంలో సైబరాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, రాచకొండ, జగిత్యాల జిల్లాల్లో కలిపి సుమారు 28 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఐబీఎం సీఈవోతో

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భేటి

**దావోస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్తో ఐబీఎం చైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చ జరిపారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని సీఎం చంద్రబాబు కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎంను ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కోరారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐలో శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు.

# టవేరా కారు బోల్తా.. పలువురికి గాయాలు



**జగిత్యాల** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రేక్ ఫెయిల్ కావడంతో టవేరా కారు అదుపు తప్పి కల్వర్ట్ వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు కాగా, అందులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మిగిలిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు హైదరాబాద్ కు చెందినవారు వేములవాడ దర్శనం అనంతరం కొండగట్టు దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## బేతంచేర్ల రైల్వే స్టేషను

# సందర్శించిన రైల్వే జీఎం



**బేతంచేర్ల:** బేతంచేర్ల రైల్వే స్టేషన్ ను రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ మంగళవారం సందర్శించారుఈ సందర్భంగా ఆయన రైల్వే గేట్ ట్రాక్ భద్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.పట్టణంలోని పారిశ్రామికవేత్త మారుతి కృష్ణ శర్మ,సిపిఐ నాయకులు భార్గవ్,బిజెపి నాయకులు నాగ మోహన్,లు రైల్వే జీఎం ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.బేతంచేర్ల లోఅమరావతి,ప్రశాంతి, ఎక్స్ప్రెస్ రైళ్లను ఆపాలని అలాగే స్టేషన్లోని కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని వారు కోరారు. ప్రజా విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## పార్టీలకు అతీతంగా

# అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధి



**బేతంచెర్ల :** బేతంచెర్ల మండలాన్ని పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చేసినట్లు ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు.మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలోమండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే జిల్లా రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు.అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.కొలుములపల్లె పంచాయతీ సర్పంచ్ చిన్న మద్దమ్మ మాట్లాడుతూ బేతంచెర్ల నుండి బలపాలపల్లె వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలిగిస్తుంటే గ్రామ టిడిపి నాయకులు అడ్డుపడుతున్నారని అన్నారు.గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన అడ్డుకుంటున్నారని వాపోయారు.ఎంపిడిఓ ఫజుల్ రహిమాన్ మాట్లాడుతూగ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

# డిప్లొమా కోర్సును చక్కగా నేర్చుకుని రైతులకు సహాయకారిగా నిలువాలి

**ఇన్ పుట్ డీలర్ల శిక్షణ తరగతులను ప్రారంభించిన కలెక్టర్**




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ (ణూజుూ×)" కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇన్ పుట్ డీలర్లకు సూచించారు. తద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవడంతో పాటు రైతాంగానికి సరైన విధంగా తోడ్పాటును అందించగల్గుతారని అన్నారు. డిచ్పల్లి మండలం బర్ధీపూర్ రైతు వేదికలో ఇన్ పుట్ డీలర్లకు ఏడాది పాటు నిర్వహించనున్న డిప్లొమా కోర్సు శిక్షణా తరగతులను కలెక్టర్ మంగళవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ ఏడాది మొదటి బ్యాచ్ లో శిక్షణ కోసం ఎంపికైన 40 మంది ఇన్ పుట్ డీలర్లను కలెక్టర్ పేరుపేరునా ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకున్నారు. ఈ డిప్లొమా కోర్సులో చేరడానికి గల కారణాలను, వారి ఆసక్తి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైనందున నిజామాబాద్ జిల్లా పరంగా చూస్తే ఈ డిప్లొమా కోర్సు శిక్షణ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉందన్నారు. వివిధ రకాల పంటల సాగులో క్రిమిసంహారక మందులు, విత్తనాల వినియోగంపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి డిప్లొమా కోర్సు సర్టిఫికేట్ అందించడం జరుగుతుందని తెలిపారు. వారు పెస్టిసైడ్స్ డీలర్ షాపును ఏర్పాటు చేసుకోవడంతో పాటు రైతులకు సరైన విధంగా, సరైన మోతాదులో పెస్టిసైడ్స్ కోసం అవగాహన కల్పిస్తారన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ శిక్షణ అందజేస్తోందని అన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల వాడకంలో తగిన పరిజ్ఞానం లేక అనేక మంది రైతులు పెట్టుబడులు నష్టపోవడం, దిగుబడులు కోల్పోవడం జరుగుతుందన్నారు. ఈ పరిస్థితిని నిలువరించేందుకు ఇన్ పుట్ డీలర్లు డిప్లొమా కోర్సులో బోధించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకుని, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరుస్తూ వారికి వెన్నుదన్నుగా నిలువాలని కలెక్టర్ సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం అవలంభించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆత్మ పథక సంచాలకులు తిరుమల ప్రసాద్, సహాయ సంచాలకులు దైవగ్లోరి, డిప్లొమా కోర్సు శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త డి.అమరేశ్, రైతు శిక్షణ కేంద్రం డీ.డీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జోగినిపల్లి సంతోష్ కుమార్‌పై ఈడీకి ఫిర్యాదు

- రాజకీయ కక్షతో చేసిందే
- కేంద్ర సంస్థలను రాజకీయంగా వాడుకోవడం తగదు
- భూ ఆక్రమణ ఆరోపణలు నిరాధారం
- సంతోష్ కుమార్ పై ఫిర్యాదును ఖండించిన బీఆరచవతీతీచస్
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు : అనుముల భాస్కర్




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ భూ ఆక్రమణలకు పాల్పడ్డారంటూ ఆరోపిస్తూ ఆయనపై ఈడీకి ఫిర్యాదు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కె. చంద్రశేఖర్ రావు అన్న కూతురు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమ్యారావు చేసిన ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి పిర్యాదు చేయడం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపుతో కూడుకున్న చర్యగా బిఆర్ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై స్పందించిన బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్, సంతోష్ కుమార్‌పై చేసిన ఆరోపణలు ఆధారహీనమైనవని అన్నారు. ప్రజా జీవితంలో పారదర్శకతతో పనిచేసిన నాయకుడిపై కావాలని తప్పుడు ఫిర్యాదులు చేసి, కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనే ప్రయత్నాలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇటువంటి చర్యలకు పార్టీ శ్రేణులు గట్టిగా ఎదురుదాడి చేస్తారని అనుముల భాస్కర్ స్పష్టం చేశారు. అలాగే ప్రజలు కూడా ఈ రాజకీయ ఆరోపణలను గమనించి తగిన సమాధానం ఇస్తారని ఆయన పేర్కొన్నారు.

## మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను వాడకండి

నర్సంపేట, జనవరి 20(ఏ.ఎం.ఎస్): మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో, ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే మాధవరెడ్డి 'ప్లాస్టిక్ వాడకండి. మేడారం ను రక్షించండి' అనే వాల్ పోస్టర్ ను ప్రారంభించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా, మీ ఆరోగ్యాన్ని రక్షించుకుంటూ గాలి, నీరు, భూమిని కలుషితం చేయకుండా పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి భక్తుడిపై ఉందని ఆయన అన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు స్వదేశీ సంకల్ప టూకే రన్

**కోరుట్ల,** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు స్వదేశీ వస్తు వాడకం పై టూకే రన్ పరుగు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ స్వీతీ అనూప్ హాజరై మాట్లాడుతూ నేటి దేశ పరిస్థితులలో మనం అందరం స్వదేశీ వస్తు వాడకం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు ఈరోజు స్వదేశీ సంకల్ప టూకే రన్ పెరుగు నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. మనందరం కూడా స్వదేశీ వస్తువులు వాడుతూ మన దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఆనంతరం పాఠశాల ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్ మాట్లాడుతూ నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం నాలుగవ స్థానంలో నుండి మూడో స్థానానికి వెళ్లడానికి ఈ స్వదేశీ వస్తు వాడకం చాలా అవసరమని మనందరం కూడా స్వదేశీ వస్తువులనే ఎక్కువగా వాడాలని తద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని చెప్పారు..అలాగే ఈ నెలలో వివేకానంద స్వామి జయంతి తోపాటు సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఈ స్వదేశీ సంకల్ప పరుగు నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయం ఆన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఒడ్నాల నరేష్, పాఠశాల ప్రబంధ కారిణి, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, సమితి ఉపాధ్యక్షుడు కార్యదర్శులు వడ్లకొండ రాజ, గంగాధర్, చెట్పల్లి శంకర్, ప్రబంధ కారిణి సభ్యులు అందె శివ ప్రసాద్, ,కొత్త సందీప్, తాటికొండ విశాల్ సమితి సభ్యులు ముదిగొండ రాజేశం, భీమనాతి రాజా గంగారం, ,పిస్కా రమేష్, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు గట్ల ప్రవీణ్, గట్ల శివకుమార్, న్యాయవాది బద్రి సృజన్, మార్గం నరేష్, వాసం పవన్, లింగ ఉదయ్ కుమార్, మానుక రజనీకాంత్, విద్యార్థులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యువత వైపే మొగ్గు పలు పార్టీల చూపు..

## మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ నాగెల్లి మహేష్ ను వరించనుందా. ..



మంథని (ప్రశ్న న్యూస్) పుర పోరులో కీలకంగా మారిన 5వ వార్డు.. జనరల స్థానం కావటంతో భారిగా పెరిగిన ఆశావహులు మున్సిపల్ ఎన్నికల్లో యువత వైపే 5వ వార్డు ప్రజల చూపు నాగెల్లికి కలిసి రానున్న పలు అంశాలు. నిత్యం స్థానిక ప్రజలతో మమేకమవుతున్నమహేష్ రాష్ట్రములో మునిసిపల్ ఎన్నికలు ఆశన్నమైన వేల మంథనిలో ఎన్నికల జోరు ఊపందుకుంది. ఇప్పటి నుండే పాలు వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు ధగ్గర అవ్వడానికి అనేక ప్రయత్నాలు మొదలు పెట్టారు. మంథని మున్సిపాలిటీలో మొత్తం 13 సంవత్సరాలు ఉండగా 5 వ వార్డు స్థానం జనరల్ రావటంతో బారీ ఎత్తున పోటీ చేసే అభ్యర్థులు 5 వ వార్డుపై కన్నేసినట్టు సమాచారం..కానీ అక్కడ నుండి ప్రజలు మాత్రమే స్థానికంగా ఉంటూ వారు అభివృద్ధి చేసే వారికి వారికి మాత్రమే ఓటు వేస్తామని బల్లా గుద్ధి చెప్పినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. ఇధిలా ఉండగా తాజాగా 5వ వార్డు నుండి నాగెల్లి మహేష్ పేరు తెరపైకి రావటంతో రాజకీయం మరింత ఆశక్తి కరంగా మారింది. 2015లో రాజకీయం అరంగేత్రం చేసిన మహేష్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసి.. కీలకమైన సోషల్ మీడియా ఇంచార్జి గా బధ్యతలు నిర్వహించి 2018 శాసన సభ ఎన్నికల్లో దుద్దిల్లా శ్రీధర్ బాబు గారి గెలుపుకు క్రుషి చేసారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుండి అవకాశం వచ్చి నామినేషన్ వేసినప్పటికే శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఉపసంహరించుకోవడం జరిగింది.. తాజగా నాగెల్లి మహేష్ తాను పోటీలో ఉంటానని ప్రకటించడంతో గ్రామ యువకులను కూడా ఆకర్షించింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే. పార్టీ నుండీ పోటీ చేస్తారా లెధా స్వతంత్ర గా పోటీ చేస్తారా అనే చర్చ జరుగుతుంది..ఎధి ఏమైన నాగిల్లి మహేష్ కి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని చెప్పవచ్చు మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కుర్చీ నాగెల్లి మహేష్ ను వరించనుందా. పుర పోరులో కీలకంగా మారిన 5వ వార్డు.. జనరల స్థానం రావటంతో భారిగా పెరిగిన ఆశావహులు. మున్సిపల్ ఎన్నికల్లో యువత వైపే 5వ వార్డు ప్రజల చూపు నాగెల్లికి కలిసి రానున్న పలు అంశాలు. నిత్యం స్థానిక ప్రజలతో మమేకమవుతున్నమహేష రాష్ట్రములో మునిసిపల్ ఎన్నికలు ఆశన్నమైన వేల మంథనిలో ఎన్నికల జోరు ఊపందుకుంది. ఇప్పటి నుండే పాలు వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు ధగ్గర అవ్వడానికి అనేక ప్రయత్నాలు మొదలు పెట్టారు. మంథని మున్సిపాలిటీలో మొత్తం 13 సంవత్సరాలు ఉండగా 5 వ వార్డు స్థానం జనరల్ రావటంతో బారీ ఎత్తున పోటీ చేసే అభ్యర్థులు 5 వ వార్డుపై కన్నేసినట్టు సమాచారం..కానీ అక్కడ నుండి ప్రజలు మాత్రమే స్థానికంగా ఉంటూ వారు అభివృద్ధి చేసే వారికి వారికి మాత్రమే ఓటు వేస్తామని బల్లా గుద్ధి చెప్పినట్టు పలువురు చర్చించుకుంటున్నారు. ఇధిలా ఉండగా తాజాగా 5వ వార్డు నుండి నాగెల్లి మహేష్ పేరు తెరపైకి రావటంతో రాజకీయం మరింత ఆశక్తి కరంగా మారింది. 2015లో రాజకీయం అరంగేత్రం చేసిన మహేష్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసి.. కీలకమైన సోషల్ మీడియా ఇంచార్జి గా బధ్యతలు నిర్వహించి 2018 శాసన సభ ఎన్నికల్లో దుద్దిల్లా శ్రీధర్ బాబు గారి గెలుపుకు క్రుషి చేసారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు నుండి అవకాశం వచ్చి నామినేషన్ వేసినప్పటికే శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఉపసంహరించుకోవడం జరిగింది.. తాజగా నాగెల్లి మహేష్ తాను పోటీలో ఉంటానని ప్రకటించడంతో గ్రామ యువకులను కూడా ఆకర్షించింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే. పార్టీ నుండీ పోటీ చేస్తారా లెధా స్వతంత్ర గా పోటీ చేస్తారా అనే చర్చ జరుగుతుంది..ఎధి ఏమైన నాగిల్లి మహేష్ కి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పలువురు ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు అని చెప్పవచ్చు.

# నకిలీ విదేశీ ఉద్యోగాల కేసులో నిందితుడిని అరెస్టు

**- నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసులు**



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నకిలీ విదేశీ ఉద్యోగ అవకాశాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కేసులో ఒక వ్యక్తిని నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు.
దర్యాప్తులో, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో నిందితుడు టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తి మాటలను నమ్మి , విదేశాల్లో అధిక జీతంతో ఉద్యోగాలు ఉన్నాయంటూ వచ్చిన తప్పుడు హామీలకు మధ్యవర్తిగా వ్యవహరించినట్లు తేలిందని సైబర్ క్రైమ్ ఎ. సి. పి వెంకటేశ్వర్ రావ్ నిజామాబాదు తెలిపారు. ఏజెంట్ , కంపెనీ లేదా ప్రభుత్వ అనుమతులను ధృవీకరించకుండా , పరిచయస్తులను విదేశీ ఉద్యోగాల కోసం థాయిలాండ్ పంపించి , టికెట్లు తదితర ఖర్చుల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. ప్రారంభంలో కొంత కమిషన్ అందుకోవడం వల్ల ఈ కార్యకలాపాలు కొనసాగాయి. థాయిలాండ్ చేరిన తర్వాత , అతని అనుమతి లేకుండా అనేక వాహనాలు, అడవి మార్గాలు , నది మార్గం ద్వారా అక్రమంగా మయన్మార్‌కు తరలించారు. అక్కడ అతని పాస్‌పోర్ట్‌ను బలవంతంగా స్వాధీనం చేసుకొని, డాంగ్మీ పార్క్ అనే ప్రదేశంలో నిర్బంధించారు. స్వేచ్ఛ లేకుండా, బయటకు వెళ్లే అవకాశం లేకుండా కఠిన నియంత్రణలో ఉంచారనితెలిపారు.

అక్కడ బాధితుడిని బలవంతంగా సైబర్ మోసాల పనుల్లో పాల్గొనేటట్లు చేశారు. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకొని మోసం చేయాలని ఒత్తిడి చేశారు. రోజూ లక్ష్యాలను పూర్తి చేయకపోతే శారీరక శిక్షలు (వాల్ చెయిర్, పుష్ అప్స్, స్క్వాట్స్) విధించేవారు. మానసిక ఒత్తిడి, భయం, అవమానం ఎదుర్కొన్నాడు, విడుదల కావాలంటే ప్రతి వ్యక్తికి యూ.ఎస్.డి5,000 చెల్లించాలని బెదిరించారు. జీతం పేరుతో ఇచ్చిన డబ్బును కూడా ఇతరుల ఖాతాల్లోకి మార్చి, బాధితుడిపై ఆర్థిక భారం మోపారు. అతని కుటుంబాన్ని కూడా బెదిరించి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించారు. ఫోన్ కాల్స్, వాయిస్ మెసేజ్‌ల ద్వారా దూషణలు, బెదిరింపులు చేశారు. యుద్ధ పరిస్థితులు, ప్రాణహానీ భయం మధ్య బాధితుడు ఇతరులతో కలిసి స్థానిక పోలీసులకు లొంగిపోయి, రెస్క్యూ సెంటర్‌లో ఆశ్రయం పొందాడు. భారత ఎంబసీ సహాయంతో ప్రత్యేక విమానంలో భారత్‌కు తిరిగివచ్చాడు.

ఈ మొత్తం కాలంలో బాధితుడు శారీరక, మానసిక, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి, మానవ హక్కుల ఉల్లంఘనకు గురయ్యాడనిబాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసిన నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో ఇతరుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు హెచ్చరిక:-**

1) సోషల్ మీడియా ద్వారా వచ్చే విదేశీ ఉద్యోగ ప్రకటనలను నమ్మవద్దు.
2) లైసెన్స్ లేని లేదా ధృవీకరణ లేని ఏజెంట్లకు డబ్బులు చెల్లించవద్దు.
3) రిక్రూట్ మెంట్ సంస్థలను ద్వారా తప్పనిసరిగా పరిశీలించాలి.
4) నిజమైన విదేశీ ఉద్యోగాలు భారీ ముందస్తు చెల్లింపులు కోరవు.
5) ఆఫర్ లెటర్, కంపెనీ వివరాలు, ఎంబసీ అనుమతులు పూర్తిగా ధృవీకరించిన తర్వాతే విదేశాలకు వెళ్లాలి.

నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద విదేశీ ఉద్యోగ ఆఫర్లను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసులు సూచించారు.

# బీసీ మహిళకు సబ్ కోట బిల్లు ప్రవేశపెట్టాలి

- ప్రెసిడెంట్ మణిమంజరి సాగర్
- బీసీ మహిళలకు సబ్ కోటాలేని మహిళా బిల్లును మేశీ అంగీకరించం
- ఫిబ్రవరి మొదటి వారంలో వేలాది మంది మహిళలతో పార్లమెంటు ముట్టడిస్తాం
- బీసీ మహిళా సంఘం సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) బీసీ మహిళలకు రాజకీయ ప్రాతినీధ్యం లేని మహిళ బిల్లును బీసీ సమాజం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదని, మహిళా బిల్లుకు సంపూర్ణ సాధికారత లభించాలంటే బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ , అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.
నేడు హైదరాబాదులోని బీసీ భవన్ లో బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తో కలిపి జాజుల శ్రీనివాస్ గౌడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లు వలన గత 80 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన పురుషులే రాజకీయ ఆధిపత్యం చేస్తున్నారని, మహిళా బిల్లు నెరవేరితే అగ్రకులాల స్థానాలలో అగ్రకుల మహిళలు వారి కుటుంబ వారసత్వానికి సంబంధించిన మహిళలు మాత్రమే మహిళా బిల్లు వల్ల ప్రయోజనం పొందుతారని, బీసీ మహిళలకు నామమాత్రపు రాజకీయ ప్రాతినిధ్యం కూడా దక్కదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లుతో బీసీలను మరోసారి మోసం చేయాలని చూస్తుందని, బీసీ మహిళలంతా సంఘటితంగా ఉద్యమించి మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట దక్కేవరకు పోరాడడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు

**మహిళా స్వయం పాలన కోసం ఉద్యమమే : మణిమంజరి సాగర్**

మహిళల స్వయం పాలన కోసం, రాజకీయ సాధికారిక కోసం ఉద్యమించే సమయం ఆసన్నమైందని, మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట దక్కించుకోవడానికి ఈనెల 28వ తేదీ నుండి ఢిల్లీలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో చలో ఢిల్లీ చేపడుతామని ఆమె హెచ్చరించారు, బీసీ మహిళలకు సబ్ కోట పార్లెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని లేనిపక్షంలో వేలాదిమంది మహిళలతో ఫిబ్రవరి మొదటి వారంలో పార్లమెంటు ముందు భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారకేశ్వరి, సంధ్యారాణి, శ్యామల, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్ గౌడ్, విజయలక్ష్మి, వెంకటమ్మ, శైలజ గౌడ్, నరసమ్మ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై చర్యలకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు.




**దేవనకొండ జనవరి 20** 2025 సంవత్సరం డిసెంబర్ నెల 24వ తేదీ కోర్టులో ఓ కేసులో లొంగిపోవడానికి వచ్చిన ముద్దాయిని కోర్టు లోకి చొరబడి ముద్దాయిని బయటకు లాక్కో వెళ్లి, కోర్టు ధిక్కరణకు పాల్పడిన చిప్పగిరి పత్తికొండ ఎస్ఐలపై చర్యలు తీసుకోవడం లో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అని న్యాయవాదులు ఎన్ .కృష్ణయ్య, చంద్రశేఖర్ నాయుడు, మహేష్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండలో న్యాయవాదులు స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద 26 వ రోజు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కోర్టు ధిక్కరణకు పాల్పడిన పోలీసులపై ఎలాంటి చర్యలు లేకపోవడం న్యాయ వ్యస్థకు అవమాన పరిచినట్లు భావించాలి అన్నారు. కోర్టు దిక్కరణకు పాల్పడిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. వారిపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ వైస్ ప్రెసిడెంట్ జెగ్గిలి రవికుమార్ , జాయింట్ సెక్రెటరీ నరసరావు, కారప్ప, నాగభూషణ్ రెడ్డి ప్రసాద్ బాబు, రవి ప్రకాష్, నారాయణస్వామి, ప్రసాద్ బాబు, శ్రీనివాస్ రెడ్డి వీరేష్ , ఇలియాస్ వెంకటేశ్వర్లు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పొగ, దుమ్ము, ధూళి కళ్లలో పడకుండా రక్షణ కల్పించడానికి గాగుల్స్

**జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్**

**ట్రాఫిక్ సిబ్బందికి గాగుల్స్ అందజేత**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులకు పొగ, దుమ్ము, ధూళి కళ్లలో పడకుండా రక్షణ కల్పించడానికి గాగుల్స్ అందజేశామని సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్ విభాగం) డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని, నిరంతరం రోడ్లపై ఉండటం వల్ల వాహనాల నుండి వచ్చే పొగ, దుమ్ము, ధూళి కళ్లలో పడకుండా రక్షణ కల్పించడానికి గాగుల్స్ (సన్ గ్లాసెస్) అందజేస్తామన్నారు. అనంతరం సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కమీషనరేట్ కార్యాలయంలో గాగుల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంత రావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట రెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మధుసుధన్, బి.ఎన్.ఎస్ రెడ్డిలతో పాటు, ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బి వి జి రామ్ జి అధినియమ్ 2025 చట్టం పై అవగాహన సదస్సు

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్ – రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) విబి జి రామ్ జి అధినియమ్, 2025' చట్టము అవగహన సదస్సు ను మంగళవారం బి జె పి పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, విష్ణు వర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి దిశలో ఇది ఒక విప్లవాత్మక చట్టం అని అన్నారు. వికసిత్ భారత నిర్మాణం కోసం వికసిత గ్రామాలకై కొత్త ఫ్రేంవర్క్ ను ఈ చట్టం రూపొందిస్తుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక చట్టం గురించి గ్రామీణ ప్రాంతాల్లో గందరగోళాన్ని సృష్టించడానికి, సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ మరియు ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నరని ఈ నేపథ్యంలో కార్మికులు, రైతులు, గ్రామీణ కుటుంబాల జీవితాలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఈ చట్టానికి సంబంధించిన వాస్తవాలు, నిజమైన స్ఫూర్తి, అసలు లక్ష్యాలను ప్రజలకు తెలియజేయడం మన కర్తవ్యం అని తెలియజేసారు. వీ+బీ=జు+గూ కింద 100 రోజుల పని కల్పిస్తే ఈ కొత్త చట్టం ద్వారా ఇప్పుడు 125 రోజుల ఉపాధికి హామీ లభిస్తుంది అని తెలిపారు. నిర్ణీత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేశారు. వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నిబంధన కూడా ఉందని తెలియజేసారు. కుటుంబాల నమోదు, ఉపాధి హామీ కార్డుల జారీ, పని కోసం దరఖాస్తులను స్వీకరించడం, పథకాలను రూపొందించడం వంటి బాధ్యతలన్నీ గ్రామ పంచాయతీలపైనే ఉంటాయి అని ఈ చట్టం కింద కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామ పంచాయతీల ద్వారా అమలు చేస్తారు. ఇది స్థానికులకు పని కల్పిస్తు గ్రామంలోని అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పరుస్తుంది. ఈ పథకం చేనీటి సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి ఆధారిత పనులు మరియు విపత్తు నిర్వహణకు సంబంధించిన పనులు చేసుకోవచ్చు అని చెరువులు, చెక్ డ్యామ్ లు, స్టాప్ డ్యామ్ లు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీలు, రోడ్లు, కాలువలు, షెడ్లు లేదా ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు చేపట్టవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ శాలువతో సన్మానించారు. అనంతరం జాతీయ గీతాలపన చేసి బిజెపి పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జగిత్యాల ప్రబారి గడ్డం శ్రీనివాస్ జనగామ ప్రబారి నందా రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆకుల రమేష్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి కవిత జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, మెదక్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్, కొల్చారం మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పంతులు హరీష్, సర్పంచులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు





## కిష్టాపూర్ లో పర్యటించిన మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్

**సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ అధికారులను ఆదేశించిన డిప్యూటీ కమిషనర్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ సర్కిల్ కిష్టాపూర్ డివిజన్ లో మంగళవారం మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించారు. కిష్టాపూర్ లో నెలకొన్న పలు సమస్యలను స్థానిక నాయకులు కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ అధికారులను డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. కిష్టాపూర్ లో పర్యటించి సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్న డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ కు స్థానిక నాయకులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెంగారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, పూడూర్ సొసైటీ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, యాదగిరి, పరుశురాం, అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, హనుమంత రెడ్డి, రంజిత్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయుక్తంగా అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్**

**పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాదమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, పులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "కమీషనర్తో భాజపా నేత తిరుపతి భేటీ"



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినభాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి. కూకుట్పల్లి నియోజకవర్గంలో ఉన్న ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో పలు ప్రాంతాల్లో మౌళిక సమస్యల పై కమీషనర్ తో చర్చించారు. అలాగే స్థానికంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లేఖ ద్వారా రాజరాజేశ్వరి టౌన్ షిప్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాగే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని గత ఇరవై సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని విఠల్ ఎంక్లేవ్ కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పలు మౌళిక సమస్యలతో ఓల్డ్ బోయిన్ పల్లిలో అభివృద్ధి కుంటుపడిందని, అలాగే వెలగని విద్యుత్ దీపాలు అధ్వాన్నమైన రోడ్లు చిన్న వానలకు పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ, అభివృద్ధికి నోచుకోని బస్తీ రోడ్లు, బొయిన్ చెరువు సుందరీకరణ పేరుతో దుర్గంధం వెదజల్లే విధంగా ఉండడం కనీసం గుర్రం డెక్కను కూడా తొలగించక పోవడం, దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఒకసారి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతాల్లో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నల్లోళ్ల శేఖర్, మహేష్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల కృషి - విద్యుత్ సమస్యల పరిష్కారం

- టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ
- సి ఈ కామేష్, టీజీ ఎస్పీడీసీఎల్ హబ్సిగూడ డివిజన్ ఎస్ ఈ పి. వెంకన్న, డి లింగయ్య, ఏడిఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ రెడ్డి ల ప్రజా బాట సమస్యలకు శాశ్వత పరిష్కారం
- మూసి పరివాహక ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా నిరంతర కృషి
- పాడైపోయిన విద్యుత్ కండక్టర్లను తొలగించి ఏవి కేబుల్స్ అమర్చడం వలన మెరుగైన విద్యుత్ సరఫరా
- డైరెక్టర్ నరసింహులు, ఎస్ ఈ వెంకన్న, ఏఈ సత్యనారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రజలు



మేడిపల్లి(ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీజీఎస్పీడీసీఎల్ అధికారులు క్షేత్రస్థాయిలో చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తోంది. విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు.

**- నిరంతర పర్యవేక్షణలో డైరెక్టర్ నరసింహులు:**

టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు నేతృత్వంలో విద్యుత్ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆయన నిరంతర పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయపరుస్తూ, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంతాల్లో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

**- ప్రజా బాటలో అధికారులు:**

హబ్సిగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సి.ఈ కామేష్, ఎస్. ఈ పి. వెంకన్న, డి. లింగయ్య, ఏడీఈ విజయ్ కుమార్ రెడ్డి, ఏఈ సత్యనారాయణ రెడ్డిలు విశేషంగా కృషి చేస్తున్నారు. "ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా వీరు స్వయంగా కాలనీలను సందర్శించి, వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. కేవలం ఫిర్యాదులు తీసుకోవడమే కాకుండా, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తూ అధికారులంటే కేవలం కార్యాలయాలకే పరిమితం కాదని నిరూపిస్తున్నారు.

**- ఏబి కేబుల్స్తో మెరుగైన సరఫరా:**

చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను గుర్తించిన అధికారులు, పాతబడిన, పాడైపోయిన విద్యుత్ కండక్టర్లను (వైర్లు) తొలగించారు. వాటి స్థానంలో అత్యాధునిక ఏబి (ఏరియల్ బంచ్డ) కేబుల్స్ను అమర్చారు. దీనివల్ల విద్యుత్ అంతరాయాలు తగ్గడమే కాకుండా, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు కూడా తప్పుతాయని అధికారులు వెల్లడించారు.

**- కాలనీవాసుల హర్షం - అధికారులకు కృతజ్ఞతలు:**

తమ సమస్యలను విన్న వెంటనే స్పందించి పరిష్కరించిన అధికారులపై బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. డైరెక్టర్ నరసింహులు, ఎస్.ఈ వెంకన్న, ఏఈ సత్యనారాయణ రెడ్డిలకు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారుల పనితీరు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బిపిఎం గ్రీన్ ల్యాండ్స్ కాలనీ అధ్యక్షులు మునికుంట్ల నరేష్ గౌడ్, సెక్రటరీ రావు నాగిరెడ్డి, అడ్వైజర్ ఎస్వీఎస్ ప్రసాద్, కాలనీవాసులు రాజు, మునికుంట్ల యాదగిరి, పలువురు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లుకు అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జగిత్యాల,** :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుసభను సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలనిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున జరగనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా పోలీస్ అధికారి అశోక్ లతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపైసంబంధిత అధికారులతో పరిశీలించారు.

సభా వేదిక, విద్యుత్, ఇతర ఏర్పాట్లుపటిష్టంగా చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, నీడ సదుపాయాలుతగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు అధికారులకు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపైప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనిసంబంధిత శాఖలను ఆదేశించారు. సభను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలనిఅధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు తగిన విధంగాఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# ప్రజల అంచనాలకు అనుగుణంగా గ్రామ పరిపాలన అందించాలి

**జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ శిక్షణ రెండవ రోజు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ..రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభివృద్ధి సంస్థ సహాకారంతో 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తారని, అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికారాలు గురించి వివరించారు. ఏ ఏ అధికారాలు ఉన్నాయో తెలిస్తే గ్రామ పరిపాలన కు దోహద పడతాయని చెప్పారు. అలాగే ఒక సర్పంచు ఎమ్మెల్యే, ఎంపీ లతో ఎలా సమన్వయం చేసుకోవాలో తెలుస్తుంది అన్నారు. ఒక విద్యార్థిలా శిక్షణ తరగతులలో చెప్పిన అంశాలను శ్రద్ధగా వినాలని, విన్న విషయాలను ఆచరించాలని సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శుల విధులు, అనుమతులు, ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఏమేమి పనులు చేయాలో శిక్షణ ద్వారా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత-సామాజిక భద్రత పథకాలపై అవగాహన



చొప్పదండి (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా, చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు ,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో, వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ సొసైటీ ఎన్‌జీవో సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం ఎస్బీవై, పీఎం జేజేబీవై, ఎస్ఎస్‌వై, ఏపీవై, పీపీఎఫ్, ఎన్ పీఎస్, పీఎం జన్?ధన్ యోజన పథకాలతో పాటు పొదుపులు, లోన్లు, అన్ క్లైమ్ డిపాజిట్లు, సైబర్ నేరాలు,1930 సైబర్ హెల్ప్ లైన్పై వివరించారు. 18--70 ఏళ్ల మధ్య వయసు గల బ్యాంక్ ఖాతాదారులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల సబ్ఇన్‌స్పెక్టర్ నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మి--భూమయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్నకొండ బ్రాంచి మేనేజర్ శర్వాణి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చొప్పదండి బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ వేద ప్రకాష్, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఓ. రేణుక, ఈ. ప్రవీణ్ కుమార్, సీఏలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



నాచారం(ప్రశ్న న్యూస్) వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాచారం ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో వాసవిమాత కు ప్రత్యేక అలకరణ చేసి పూజలు నిర్వహించి, వాసవి చరిత్రను పఠించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ(బండల), గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, ప్రధాన కార్యదర్శి బొగ్గారపు రమేష్ గుప్తా, కోశాధికారి భాస్కర్, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**కరీంనగర్** ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పోలీసు కవాతు మైదానంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్టేజీ, పార్కింగ్, విద్యుత్, అలంకరణ, సౌండ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, చిన్నారులు ఎక్కువ సంఖ్యలో వేడుకలకు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 108, 102, బాల రక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలన్నారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది పేర్లను పరిశీలించి నివేదికలు పంపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ కవాతు మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పోలీస్ బందోబస్తు తో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# జర్నలిస్టులు రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత

**జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు**

**జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది**

**జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి**

హైదరాబాద్( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ యువత రాజకీయాలకు రావాలని, రాజకీయాల్లోకి వచ్చే ప్రతి యువతకు తన మద్దతు ఎప్పుడు ఉంటుందని ప్రజలకు మేలు చేయాలన తపన అందరికీ ఉండదని, రాజకీయాల్లో ప్రత్యర్థులను తట్టుకొని నిలబడడం చాలా అవసరమని,,జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని జర్నలిస్టు సమాజానికి మార్గదర్శకులు గా ఉండాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించాలని, వాస్తవాలను ధైర్యంగా పత్రికల్లో రాసే జర్నలిస్టులు చాలా తక్కువగా ఉంటారని, అవినీతి అక్రమాల పట్ల గలాన్ని గట్టిగా వినిపించి ప్రశ్నించే తత్వం ఒక జర్నలిస్టు లకే ఉంటుందని జర్నలిస్టు సోదరుడు కీర్తి సంతోష్ రాజ్ కు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు శ్రీవాణి,రంగు శేఖర్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే సత్యం

**- చొప్పదండిలో సంక్షేమం**

**- పారదర్శక పాలనకు నిదర్శనం**

**- చొప్పదండి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల మంజూరుకు కృతజ్ఞతలు**

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు : కొలుపుల ప్రవీణ్ హర్షం - కృతజ్ఞతలు**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం వ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా బోయినిపల్లి మండలం,బూరుగుపల్లి గ్రామానికి కేవలం వారం-పది రోజుల వ్యవధిలోనే పలు ఆర్థిక సహాయాల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ బోయినిపల్లి మండల యువ నాయకులు కొలుపుల ప్రవీణ్, స్థానిక నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఎలచవతీతీచసీ కింద రూ.5 లక్షలు, రైతు భీమా కింద రూ.5 లక్షలు, కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా రూ. 1,00,116, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.16 వేల ఆర్థిక సహాయం మంజూరు చేయడం పట్ల చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంకు బూరుగుపల్లి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందిస్తూ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సేవలు అభినందనీయమని ఆయన తెలిపారు. వారి వెంట బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు కొలుపుల మల్లేశం, కల్లెపల్లి మమత, మాజీ సర్పంచ్ పెంచాల సత్తయ్య, అతికం చంద్రయ్య, శ్రీనివాస్, రవి, నాంపల్లి, శంకరయ్య, నగేష్, బోయిని వేణు, నాగార్జున్, సుధాకర్, ప్రవీణ్, తదితర నాయకులు ఉన్నారు.





# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలియజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎసచవతీతీచసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కు అన్ని వసతులు కల్పించాలి

**నీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండవద్దు:అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష**




సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మతు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ కోసం ముందస్తుగా సమావేశం నిర్వహించిన అధికారులకు మైనార్టీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# గోశాలల నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు

**రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి**

**రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) అధునాతన గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి తెలిపారు. అధునాతన పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, యాదాద్రి భువనగిరి లక్ష్మీనరసింహ స్వామి, ఆలయాలకు అనుబంధంగా గోశాలల నిర్మాణం తదితర అంశాలపై రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధునాతన పద్ధతుల్లో గోశాలల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. జిల్లాల్లో గోశాలల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని కలెక్టర్, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుర్తించాలని అన్నారు. దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, వివరాలు పంపించాలని ఆదేశించారు.

## స్థలం గుర్తించాం

జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో స్థలం గుర్తించామని, దానిని తాను పరిశీలించానని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాల కోసం దృఢమైన, ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు ఇందిరాగాంధీ



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి ఉక్కు విగ్రహం ఏర్పాటు కావడం చారిత్రాత్మక శుభపరిణామం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కామారెడ్డి ఇందిరమ్మ చౌక్ వద్ద మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశ ప్రయోజనాల కోసం దృఢమైన, ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకున్న నాయకురాలు ఇందిరాగాంధీ,దేశానికి దశ, దిశ చూపిన దూరదృష్టి గల మహానేత,సాహసోపేతమైన నిర్ణయాలకు చిరునామాగా నిలిచిన ఇందిరాగాంధీ,బ్యాంకుల జాతీయకరణ చేసి సామాన్య ప్రజలకు ఆర్థిక శక్తిని అందించిన నాయకురాలు,నిజమైన ప్రజాస్వామ్య పాలనను దేశానికి అందించిన మహానాయకురాలు, అపూర్వమైన చరిష్మా, సమ్మోహన శక్తి కలిగిన నాయకురాలు ఇందిరాగాంధీ అని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీ, నెహ్రూ జైలు జీవితం గడిపారూ,బీజేపీ అనైతిక రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శ చేసారు.గాంధీ-నెహ్రూ కుటుంబ చరిత్రను చెరిపివేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందన్న ఆరోపణ చేసారు.రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని అమలు చేయాలని బీజేపీ ప్రయత్నంకులం, మతం పేరుతో బీజేపీ దేశాన్ని విభజించే కుట్ర చేస్తుంది అన్నారు.తెలంగాణలో ప్రజాపాలన ప్రభుత్వం మహిళా కేంద్రంగా పాలన కొనసాగిస్తోందనిదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు.ఈకార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలకవర్గం అవినీతిపై

# తిరుగుబాటు చేస్తా

- సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ ఆర్గనైజేషన్
- పదవులు లేకున్నా పోరాటం చేసిన జలాల్ - రాజకీయ పార్టీలు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి
- మాజీ ప్రజాప్రతినిధులు పోటీ చేస్తే ఓడించాలని కార్పొరేషన్ ఓటర్లకు పిలుపు
- ఏదైన పార్టీ అవకాశం ఇస్తే 29,30, డివిజన్లో ఏదో ఒకచోట జలాల్ పోటీ చేసే అవకాశం
- ఈ ఒక్కడు గెలిస్తే చాలు చీల్చి చెండాడుతాడు అంటున్న మేధావర్గం










**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీల నుంచి పోటీ చేసేందుకు ఆయా అభ్యర్థుల హడావుడి డివిజన్లో బాగానే కనిపిస్తుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పోటీదారులు గల్లి గల్లి తిరిగి ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నట్లు కనబడుతుంది. ఒకపక్క పోటీ చేసే వారంతా ఓటుకు ఎంత ఇవ్వాలి ఏ కులం ఓట్లు ఎంతున్నాయి, ఎవరితో చెపితే ఈ ఓట్లు పడతాయి, డబ్బులు ఎలా అరేంజ్ చేసుకోవాలనే దేవులాటలో కాంట్రాక్టర్లు బడా బాబులు మాజీలు... సేవ్ కొత్తగూడెం సేవ్ మునిసిపాలిటీ అనే నినాదంతో అనేక ఉధృత పోరాటాలు నిర్వహించిన జలాల్ మరోపక్క అన్నట్లుగా కనబడుతుంది. ప్రజలను మాజీలకు ఓట్లు వేయొద్దని రాజకీయ పార్టీలు కొత్తవారికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తులు చేస్తూనే మరోపక్క ప్రజలను నోటు తీసుకోండి కానీ ఆలోచించి ఓటు వేయండి అంటూ సోషల్ మీడియా రీల్స్ పలు బస్తీలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీలో బస్ షెల్టర్లు నిర్మించాలని, కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని, మూత్రశాలలు నిర్మించాలని, వ్యాపార సముదాయాలు పంపిణీ చేయాలని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పట్టణంలోని నిరుపేదలైన 807 మందికి పాత కొత్తగూడెంలో స్థలాలు పంచేదాకా దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అనేక విజ్ఞప్తులు, ధర్నాలు , నిరసనలు చేసి సమస్యల పరిష్కారానికి బాసట వేశాడు. గత పాలకులు డబల్ బెడ్రూంలో నిర్మించకుండానే ప్రజలను మోసం చేశారని మరో పోరాటం నిర్వహిస్తూనే ఆ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు నడపడమే కాకుండా మున్సిపాలిటీలోని వివిధ రకాల టెండర్ల అవినీతిపై అక్రమ దోపిడీపై అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు సామాజిక ఉద్యమకారులకు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల్లో చికెన్, మటన్ టెండర్లు లక్షల్లో వెళ్తుంటే కొత్తగూడెంలో నామినల్ ధరలకే టెండర్లు పోవడంపై తీవ్ర విమర్శలు గుప్పించి ఒకానొక దశలో పాలకవర్గం మొత్తం ఒకవైపు సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ జలాల్ ఒకవైపు అన్నట్లుగా సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కొత్తగూడెం మున్సిపాలిటీ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు ఏనాడు జరగనంత అవినీతి గత ఐదేళ్లలో జరిగిందని అందరూ సిండికేట్ అయి రాజకీయాలు చేస్తున్నారని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పై కోర్టులో వాదనలు వినిపిస్తున్నప్పటికీ ఎన్నికల హడావుడి కొత్తగూడెంలో విస్తృతంగా కొనసాగుతుండడంతో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పోటీదారులు ఎక్కడ చూసినా హడావుడి కనిపిస్తుండడం మాజీలకు సీట్లు రాకుండా వచ్చిన ప్రజల్లో వారు చేసిన అవినీతి అక్రమాలను వివరించి ఓడించేందుకు ప్రణాళికలు రచించి అవి అమలు చేసేందుకు విస్తృత ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. 807 మంది స్థలాల పోరాటంతో పాటు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో తో పాటు పట్టణంలో అనేకమంది నిరుపేదలు గత పాలకవర్గంపై గట్టి వ్యతిరేకత ఉన్నట్లు కనబడుతుంది ఇదే సదా అవకాశాన్ని ఉపయోగించుకొని నూతన వారికి అవకాశం వచ్చేలా కొత్త వ్యక్తులతో పాలకవర్గం ఏర్పాటు అవకాశాలు లేకపోలేదు వివిధ రాజకీయ పార్టీలు డబ్బులే ప్రధాన గెలుపు గుర్రాలే పాతవారు అంటూ సీట్లు ఇచ్చి మునిగిపోక తప్పదన్నట్లు పట్టణంలో పలువురు చర్చించుకున్నట్లు తెలుస్తుంది. పదవులున్న లేకున్నా పోరాటం చేస్తా అంటున్న ఆవాజ్ పట్టణ కార్యదర్శి సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్ ప్రజాప్రశ్న జిల్లా ప్రతినిధితో మాట్లాడుతు కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలనేదే తన ప్రధాన డిమాండ్ అన్నారు. ప్రజా ప్రతినిధి పదవులు రొటేషన్ పద్ధతిలో అందరికీ అవకాశాలు రావాల్సిన అవసరం ఉందిని, బీసీ సంఘాలు సైతం కొత్తవారికి సీట్లు ఇచ్చేలా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయాలని కొత్త వారికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం ఓటర్లు చైతన్య వంతులని కచ్చితంగా ఆలోచించి ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేసిన ఆయన నిరుద్యోగ యువత స్థానిక సంస్థలలో పోటీకి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నిజాయితీపరులకు నూతనంగా పోటీ చేసే వారికి సేవ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్లు బడా బాబులు డబ్బు సంచులతో వచ్చే వారిని ఓడించాలని అలాంటివారిని అడ్డుకట్ట వేయాలంటే యువకులు బరిలో ఉండాలని ఆయన కోరారు. వివిధ కుల సంఘాలు బీసీ సంఘాలు పాతవారిని నిలబెట్టాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తులు చేయవద్దని నూతన అభ్యర్థులకు అవకాశాలు కల్పించాలని పిలుపునియ్యాలని ఆయనే తెలిపారు. కొత్త వారికే మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత పాలకవర్గం ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడిందో ఎన్ని రాజకీయ పార్టీలు మారుతూ కుప్పిగంతులు వేశారో ప్రజలందరూ గమనించే ఉన్నారని సరైన తీర్పుని ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ప్రాతిపదికన అవకాశం ఉంటే, పార్టీ అవకాశం ఇస్తే 29,30, డివిజన్లో ఎక్కడో ఒకచోట పోటీ చేసేందుకు ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**రాయచోటి ,జనవరి 20:** ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తోందని మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కేర్ యూనిట్ను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం..ఆస్పత్రి అభివృద్ధి కి కమిటీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రత్యేకంగా చొరవ చూపుతూ అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు.రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో కావలసిన పరికరాలు సమకూర్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో ఉన్న జనరేటర్స్ కు తన సొంత నిధులతో డీజిల్ సరఫరా చేస్తానని మంత్రివర్యులు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులకు చాలావరకు పేదవాళ్లు వస్తుంటారని దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుంది అనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి చిన్న సమస్య వచ్చిన వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆసుపత్రి అభివృద్ధిపై పలు అంశాలను వైద్యులు, సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు...రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణా పనులను మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూరాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా 23 కోట్ల రూపాయలతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నందు క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు..ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు మరియు ఆస్పత్రి సిబ్బంది పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు..మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి గారి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి గారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రి గారిని సత్కరించినారు.ఫిబ్రవరి 16,17 తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ తల్లి జాతరకు పగడ్బందీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గంగమ్మ తల్లి జాతర నిర్వాహకులకు సూచించారు.మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనంతపురం గ్రామంలోని గంగమ్మ తల్లి పార్వేట ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ఫిబ్రవరి 16, 17వ తేదీలలో జరిగే అనంతపురం గంగమ్మ తల్లి జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ జాతరలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని జాతర కమిటీ నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని భక్తులకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రాత్రి సమయంలో కరెంటు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు మండల టిడిపి అధ్యక్షుడు మదన్మోహన్,ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్యదవ్, టిడిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,సుబ్బారెడ్డి,పాపయ్య, ఏఎంసీ చైర్మన్ షఫీ నాయక్,బాబురెడ్డి,అంకన్న,చికెన్ భాష మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లులకు బంగారం.. వ్యాపారులకు వరం

మంథని, : భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క-సారలమ్మ మహా జాతర కోలాహలం మొదలైంది. కోరిన కోరికలు తీర్చే తల్లులకు భక్తులు నిలువెత్తు బంగారం(బెల్లం) తులా భారం సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది. జాతర సమీపిస్తుండటంతో ఉమ్మడి జిల్లాలో బెల్లం అమ్మకాలు ఊపందుకున్నాయి. వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. గతంతో పోల్చితే ఈసారి భారీగా అమ్మకాలు పెరుగుతాయని వారు భావిస్తున్నారు. దీంతో ముందస్తుగా భారీగా ప్రస్తుతం నిల్వ చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికల శిక్షణ: అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

కొత్తగూడెం, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధమవుతోంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

## సీబీసీ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇల్లందు, : ఇల్లందు సింగరేణి కాలనీలో వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సీబీసీ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం ప్రజలను ఏకం చేసి, ఉద్యమకారుల్లో ఉత్తేజాన్ని నింపిందని ఆయన అన్నారు. జాతీయ భావాన్ని చాటిచెప్పే ఇలాంటి ప్రదర్శనలు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బస్సు ప్రమాదం.. క్షతగాత్రులు వీరే!

భద్రాచలం, : దమ్మపేట మండలం గట్టుగూడెం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ధూళిపాల సోమయాజులు, కనక లక్ష్మి కుమారి, తేజశ్రీ, వేదశ్రీ, కందుల భాను, నిత్య రోషిని, డ్రైవర్ కాళ్ల శ్యాంప్రసాద్, క్లీనర్ కాసాని శ్రీను, మట్టా శ్రీనివాసరావు, మట్టా సుజాత, మట్టా జయదీప్, నాగులపల్లి ప్రశాంత్ కుమార్, దుగ్గిరాల గన్నమ్మ గాయపడ్డారు. క్షతగాత్రులను దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుగుతోంది.

## స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు:

### బద్వేలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి



**బద్వేలు** కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడం తో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు.ఎవరైనా మరణిస్తే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో,సర్వేయర్,టీడీపీ నాయకులు పోలిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు




**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల సర్కిల్ నందు మంగళవారం సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన బ్రాహ్మణులు ఘనంగానిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు గురు స్వామి ఆధ్వర్యంలో సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు పెద్ద బాల నరసింహులు బృందం మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు నాగేశ్వరరావు,చంద్ర మధు, సుబ్బరాయుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఎక్కడ నెగ్గాలో కాదు ప్రజల కోసం ఎక్కడ తగ్గాలో తెలిసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్

డెలివరీ బాయ్ కష్టాలు తెలుసుకోవడానికి తానే డెలివరీ బాయ్గా మారిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పెనమలూరు డెలివరీ బాయ్స్ రోజూ ఎదుర్కొనే కష్టాలు ఏంటి? వారి పని ఎంత కఠినంగా ఉంటుంది? ఇవన్నీ తెలుసుకోవడానికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్వయంగా డెలివరీ బాయ్గా మారారు. ఇన్స్టామార్ట్ డెలివరీ బాయ్ వేషంలో ఆర్డర్స్ డెలివరీ చేస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించారు.

ఈ కష్టాలను దగ్గరగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్వయంగా ఇన్స్టామార్ట్ డెలివరీ బాయ్గా మారారు. పాలకుడిగా కాదు ప్రజా సేవకుడిగా, ప్రజల కోసమే తాను, ప్రజలతో తాను అని మరొకసారి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నిరూపించారు ఎక్కడ నెగ్గాలో కాదు? ప్రజల కోసం ఎక్కడ తగ్గాలో తెలిసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అని ప్రజలు ప్రగాఢ అభిప్రాయాన్ని తెలియచేస్తున్నారు

# గ్రామీణ సంస్కృతికి జాతీయ గుర్తింపు

- ఒగ్గుడోలు కళాకారుడు సంబ నర్సయ్య ఎంపిక హర్షణీయం
- గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ఒగ్గుడోలు
- నపీరా నాదం ప్రదర్శనకు అవకాశం
- విలాసాగర్ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రిపబ్లిక్ డే పరేడ్-2026లో ఢిల్లీ కర్తవ్యపథ్ వేదికగా తెలంగాణ ఒగ్గుడోలు--నపీర నాదం కళా ప్రదర్శనకు అవకాశం లభించడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించనున్నారు. డా. ఒగ్గు రవి నేతృత్వంలోని బృందంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామానికి చెందిన ఒగ్గుడోలు కళాకారుడు సంబ నర్సయ్య ఎంపిక కావడం ప్రత్యేక విశేషం. జనవరి 8 నుంచి 25 వరకు రిహార్సల్స్ జరగగా, జనవరి 26న గణతంత్ర దినోత్సవ పరేడ్?లో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా విలాసాగర్ గ్రామ సర్పంచ్, కురుమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య హర్షం వ్యక్తం చేస్తూ, సంబ నర్సయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గ్రామీణ జానపద కళలకు ఇది చారిత్రక ఘట్టమని ఆయన పేర్కొన్నారు.

# అభివృద్ధి ప్రస్థానానికి మరోసారి
# ఆశీర్వదించి అవకాశమివ్వండి

- రూ.6 కోట్ల అభివృద్ధి పనులే నా అస్త్రం
- గత పనులే సాక్ష్యం
- మున్సిపల్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా మాజీ చైర్మన్,మాజీ 6 వ వార్డు కౌన్సిలర్ : వడ్లూరి గంగరాజు
-4 వ వార్డు బరిలో... వడ్లూరి గంగరాజు



చొప్పదండి (ప్రశ్న న్యూస్) చొప్పదండి 6వ వార్డు మాజీ కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఈసారి కూడా అభివృద్ధే ధ్యేయంగా 4వ వార్డు కౌన్సిలర్?గా మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గతంలో 6వ వార్డు కౌన్సిలర్ గా తన పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, 4వ వార్డులో తనకు ఆశీర్వాదం అందించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

గత ఐదేళ్లలో 6వ వార్డు పరిధిలో ప్రజల సహకారంతో పాటు అప్పటి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆశీర్వాదంతో సుమారు 6 కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు వడ్లూరి గంగరాజు తెలిపారు.

**- చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులు**

రూ.2.50 కోట్లు – పాత వెదురుగట్ట రోడ్డును తారు రోడ్డుగా నిర్మాణం,రూ.35 లక్షలు – చొప్పదండి లైబ్రరీ అభివృద్ధి (ఉమ్మడి జిల్లాలోనే నెంబర్-1 స్థాయిలో),రూ.21 లక్షలు – రైతుల అవసరాల కోసం రైతు వేదిక నిర్మాణం,రూ.60 లక్షలు (ఎస్సీ సబ్ ప్లాన్) – సిమెంట్ రోడ్ల నిర్మాణం,రూ.50 లక్షలు – స్మశాన వాటిక నిర్మాణం,రూ.12 లక్షలు – పాత చింతల బడి పునర్నిర్మాణం, వాటర్ ట్యాంకులు, బోరు మోటర్లు, మరమ్మత్తులు,రూ.10 లక్షలు – కరెంట్ స్తంభాలు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు,రూ.30 లక్షలు – బస్తీ దవాఖానాకు నిధుల మంజూరు,రూ.30 లక్షలు (డి.ఎం.ఎఫ్.టి,ఎస్డీఎఫ్) – అదనపు సిమెంట్ రోడ్లు,రూ.8 లక్షలు – క్రీడా ప్రాంగణం, కల్వర్టులు, బతుకమ్మ ఘాట్, వాటర్ పైప్ లైన్లు, మంచి నీటి బావి మోటర్లు, హాస్టల్ విద్యార్థులకు నీటి సౌకర్యం

అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు, కళ్యాణలక్ష్మి పథకం, సీఎంఆరచవతీతీచఫ్ ,ఎల్.

ఓ.సీలు, నూతన రేషన్ కార్డులు అందించడంలో కృషి చేసినట్లు తెలిపారు.

**- కరోనా సంక్షోభ సమయంలో సేవలు**

తన ఐదేళ్ల పదవీకాలంలో రెండు సంవత్సరాలు కరోనా, ఒక సంవత్సరం ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే రూ.6 కోట్ల అభివృద్ధి సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల మధ్యే ఉండి నిత్యావసర వస్తువులు,సరుకులు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశామని తెలిపారు. విదేశాల్లో ఉపాధి నిమిత్తం వెళ్లి కరోనా సమయంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు ఇండియా ఎంబస్సీ,అప్పటి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారంతో ఆర్థిక సహాయం అందించడంలో చొరవ చూపినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ జరగని స్థాయిలో అభివృద్ధిని తన పదవీకాలంలో సాధించానని, అదే నమ్మకంతో 4వ వార్డులోనూ అభివృద్ధిని కొనసాగిస్తానని వడ్లూరి గంగరాజు ప్రజలకు భరోసా ఇస్తూ,4 వ వార్డు కౌన్సిలర్ గా ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వడ్లూరి గంగరాజు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా
# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం


- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- రూ.3 కోట్లతో నూతన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలంలోని వర్ధవెల్లి గ్రామ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి రామన్నపేట వయా రాజన్నపేట, రెడ్డిపురం-దుబ్బపల్లె వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ సీఆరచవతీతీచర్ నిధుల ద్వారా రూ.3 కోట్ల వ్యయంతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్డు మౌళిక వసతులు కీలకమని పేర్కొన్నారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో వర్ధవెల్లి నుంచి రామన్నపేట,రాజన్నపేట, రెడ్డిపురం,దుబ్బపల్లె గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సమర్థవంతంగా వినియోగించి, నాణ్యమైన పనులు చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో గ్రామాభివృద్ధి

- సామాజిక న్యాయమే లక్ష్యం
- అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షులు : కొలెపాక శంకరయ్య
- మల్లాపూర్‌లో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



గంగాధర (ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ సంఘం నూతన కమిటీని గ్రామ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా కొలెపాక శంకరయ్య, ఉపాధ్యక్షులుగా గజ్జెల సురేష్, కొలెపాక దిలీప్, కొలెపాక హరీష్, ప్రధాన కార్యదర్శిగా మాంకాల తిరుపతి, కోశాధికారిగా కొలెపాక వేణు కుమార్, సలహాదారులుగా కొలెపాక శంకరయ్య, నరేష్, ప్రచార కార్యదర్శిగా రమేష్, గౌరవ అధ్యక్షులుగా కొలెపాక మల్లేశం, కొలెపాక వెంకట స్వామి, కొలెపాక అశోక్, కొలెపాక స్వామి, కనకయ్య, కొలెపాక నాయికయ్యలను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొలెపాక శంకరయ్య మాట్లాడుతూ,“డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సంఘం పనిచేస్తుంది. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలి. గ్రామాభివృద్ధి, యువతకు అవగాహన, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో అంబేద్కర్ సంఘం క్రియాశీలక పాత్ర పోషిస్తుంది” అని అన్నారు. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం కావడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# కేటీఆర్ ను కలిసిన మెదక్ టిఆర్ఎస్ పార్టీ
# అధ్యక్షులు మామిండ్ల ఆంజనేయులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ప్రజా నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత ప్రజా నేత మామిడ్ల ఆంజనేయులు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మామిడ్ల ఆంజనేయులకు వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల లో అధిక మెజారిటీ గెలవాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి మెజారిటీతో గెలువాలని చెప్పుతూ కంగ్రాట్స్ తెలియ జేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మెదక్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగురు వెయ్యాలని బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) మెదక్ జిల్లా నాయకులతో అన్నారు. మంగళవారం రోజున మెదక్ నాయకులతో పాటు మెదక్ జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో కలిసి కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మెదక్ జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జెండా ఎగురు వెయ్యడం ఖాయమని వారితో అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి పుట్టిందని బి ఆర్ యస్ పార్టీపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ప్రజలకి ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు అవుతున్న అమలు కాలేవని మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై ప్రజల దృష్టికి తీసుకుపోవాలని నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఆర్కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, స్థంభంపల్లి గ్రామ పరిధిలో గంజివాగుపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులను మంగళవారం చొప్పదండి శాసనసభ్యులు,కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు త్వరితగతిన ఉపయోగపడేలా పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ హైలెవల్ బ్రిడ్జి పూర్తయితే వర్షాకాలంలో గ్రామస్తులు ఎదుర్కొనే రాకపోకల ఇబ్బందులు తొలగి, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# జిపి వ్యాపార గదుల కొరకు టెండర్



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి గ్రామ పంచాయతీకి చెందినటువంటి కమర్షియల్ కాంప్లెక్స్ ఆరు గదులు 2026,2027 సంవత్సరాలకు గాను ఈనెల 24 వ తేదీన మండల పంచాయతీ అధికారి ధర్పల్లి ఆధ్వర్యంలో బహిరంగ వేలం ద్వారా కేటాయించబడును ఇట్టి వేలంలో పాల్గొను వారు డిపాజిట్ రుసుము గ్రామపంచాయతీలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు ఇతర వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయం ధర్పల్లి నందు సంప్రదించలాని మండల పంచాయతీ అధికారి రాజేష్ తెలిపారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి
# 5 సంవత్సరాల జైలు శిక్ష

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) వడ్ల నిరంజన్ అనే వ్యక్తి కారు డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన డ్యూటీ ముగిసిన అనంతరం కల్లు దుకాణం వద్ద కల్లు తాగడానికి వెళ్లాడు. ఆ సమయంలో నిరంజన్?కు ఇవ్వాల్సిన డబ్బుల విషయమై శివ ప్రసాద్?ను అడగగా, “నీకు ఎక్కడివి డబ్బులు ఇచ్చేది?” అని మాటలతో గొడవ మొదలైంది. గొడవ సమయంలో శివ ప్రసాద్ కల్లు సీసాను పగలగొట్టి, నిరంజన్ చెవి మరియు గొంతు మీద చంపాలనే ఉద్దేశ్యంతో బలమైన గాయాలు చేశాడు. ఈ ఘటనపై నర్సాపూర్ పోలీస్ స్టేషన్?లో అప్పటి ఎస్?ఐ లింగం కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహించి పూర్తి సాక్ష్యాధారాలను సేకరించారు. ప్రస్తుత ఐఓ రంజిత్ రెడ్డి కోర్టులో సాక్షులను సమర్పించగా, పబ్లిక్ ప్రాస్యూటర్ తన వాదనలను వినిపించారు. ఈ కేసులో ఫస్ట్ క్లాస్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి సుభావాలి నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ కేసు విచారణలో లైసన్ ఆఫీసర్ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ , సీడోఓ హరిబాబు సహకరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు అభినందించారు.

# ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

భూ భారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మంగళవారం కొల్చారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయం ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూతు లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తాహాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. భూ రికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ సేలబస్ ను అడిగి తెలుసుకున్నారు. డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో అత్యధిక ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని, సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,కాలేజీ ఉపన్యాసకులు,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# వీళ్ళ అవినీతి తగ్గదు..

# ప్రభుత్వ ఆదాయం పెరగదు

**ముషీరాబాద్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల వెనుక అధికారుల మౌనం**

**లంచాల ఆరోపణలపై ఏసీబీ నిద్రపోతుందా.?**

**అక్రమ నిర్మాణాలపై చర్యలు మరిచిన ఎసిపి, సెక్షన్ ఆఫీసర్**

**నోటీసులు ఇచ్చామంటారు చర్యలు తీసుకోరు, లంచాల కోసమేనా.?**







**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో అధికారుల అవినీతికి నిదర్శనంగా అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. సెల్లార్లు, అదనపు అంతస్తులు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలు ప్రజల కళ్లముందే నిలుస్తున్నా డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రత్యేకంగా అశోక్ నగర్ రహదారిపై, పక్కింటి నెంబర్ 1-10--196/కె వద్ద నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ సెల్లార్, అదనపు అంతస్తులపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా, ఫోటోలు, వీడియోలు అందించినా అధికారుల చర్యలు మాత్రం శూన్యంగా మారడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కళ్ళ ముందు ఇంత భారీగా అవినీతి అక్రమాలు జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉంటూ సమాజంలో భ్రష్టు పట్టిస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రజలు అనేక ఆరోపణలు, ఫిర్యాదులు చేస్తుంటే ముషీరాబాద్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు కొంతమంది అధికారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ అంతస్తులు, సెల్లార్లకు భారీ మొత్తాల్లో లంచాలు చెల్లిస్తే చర్యలు తీసుకోరని ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య పాత్రపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నా, ఎలాంటి సీజ్ లు, కూల్చివేతలు జరగకపోవడం వెనుక కారణమేంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### అధికారుల అవినీతి దాహానికి ప్రజలకు కలుగుతున్న అనేక అనుమానాలు..

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా డిప్యూటీ కమిషనర్ ఏసిపి ల చర్యలు ఎందుకు లేవు.?
నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్లు, అక్రమ అంతస్తులు ఎలా కొనసాగుతున్నాయి.?
లంచాల ఆరోపణలపై జిహెచ్ఎంసి కమిషనర్ విజిలెన్స్ అంతర్గత విచారణ ఎందుకు ప్రారంభించలేదు.?
అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) ఈ వ్యవహారాన్ని పట్టించుకోదా.?
ముషీరాబాద్ సర్కిల్‌లో జరుగుతున్న ఈ వ్యవహారం ఒక్క భవనం సమస్య కాదు. ఇది మున్సిపల్ వ్యవస్థలోని లోపాలను, అధికారుల నిర్లక్ష్యాన్ని, అవినీతిపై ప్రజల అనుమానాలను బయటపెడుతోంది. దానికి తగ్గట్టుగానే ఉన్నత అధికారులు కూడా కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వెనక వాళ్లకు కూడా భారీగా లంచాలలో వాటాలు అందుతున్నాయన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

### డిప్యూటీ కమిషనర్, ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ పై ఏసీబీ విచారణ ఎప్పుడు.?

ముషీరాబాద్ సర్కిల్ జరుగుతున్న అవినీతి అక్రమాలపై వస్తున్న అనేక ఆరోపణలపై ఏసీబీ తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలి. అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులు ఎవరో, మౌనం వహించిన వారు ఎవరో స్పష్టంగా తేల్చాలి. నిజం బయటపడితే తప్ప, అవినీతి అధికారుల సంఖ్య తగ్గుతుంది. ప్రజల విశ్వాసం పునరుద్ధరించబడదు. అవినీతిపై ప్రజలు ప్రశ్నలు అడగడం నేరం కాదు. ప్రశ్నలకు బాధ్యతగల అధికారులు సమాధానాలు ఇవ్వకపోవడమే అసలు నేరం. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ స్పందించి ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అవినీతికి అక్రమ నిర్మాణాలే నిదర్శనం

**పాత బేగంపేట సర్కిల్‌లో బహిరంగంగా మున్సిపల్ చట్టాల ఉల్లంఘన**

**నోటీసులు జారీ చేసి మౌనం వహించడం ఎందుకో.?**

**కూల్చివేతలు చేయకుండా రాజకీయ నాయకుల పేరుతో కాలక్షేపం**

**టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యమా. లేక అవినీతా.**





సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) అక్రమ నిర్మాణాలే జిహెచచవతీతీచంసి అధికారుల అవినీతికి ప్రత్యక్ష సాక్ష్యాలుగా మారుతున్నాయి. నిబంధనలు, చట్టాలు, నోటీసులు అన్నీ కాగితాలకే పరిమితమై, వాస్తవంలో మాత్రం అవినీతి రాజ్యమేలుతోందన్న ఆరోపణలకు పాత బేగంపేట సర్కిల్ పరిధి అద్దం పడుతోంది.పాత బేగంపేట సర్కిల్ పరిధిలోని రామ్ గోపాల్ పేట్ లో ఈ పక్కింటి నెంబర్ 2-4-148/2,3,4 వద్ద భారీ అక్రమ నిర్మాణం, పక్కింటి నెంబర్ 2-4-129 వద్ద అక్రమ నిర్మాణం బహిరంగంగానే కొనసాగుతోంది. పూర్తి అనుమతులు లేకుండా, బిల్డింగ్ ప్లాన్ మంజూరు లేకుండానే నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం రెండు నోటీసులు జారీ చేసి కూల్చివేతలు, సీజ్ చేయకుండా కళ్లు మూసుకుని కూర్చున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు.రాజకీయ నాయకుల అండ అంటూ వాళ్ళ పేరుతో భయపెడుతూ తప్పించుకుంటున్న అధికారులు తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత బేగంపేట సర్కిల్ పరిధిలోప్రజలు ప్రశ్నిస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సమాధానం ఇవ్వకుండా "ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల మద్దతు ఉంది" అంటూ మాట దాటవేతకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు, రాజకీయ ఒత్తిళ్లను కారణంగా చూపుతూ అక్రమాలకు రక్షణ కవచంగా మారుతున్న వైనం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో భారీగా అక్రమ నిర్మాణాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నోటీసులు ఇవ్వరు, కూల్చివేతలు అసలు చేయనే చేయరు..

మున్సిపల్ శాఖలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి తీవ్రస్థాయిని దాటిపోయింది.
మున్సిపల్ చట్టాల ప్రకారం అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువులో కూల్చివేతలు చేయాలి. కానీ పాత బేగంపేట సర్కిల్ పరిధిలో ఈ ప్రక్రియ పూర్తిగా తారుమారైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేసినట్లు రికార్డుల్లో చూపించి, ఆ తర్వాత కూల్చివేతలు చేయకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ చట్టాల సెక్షన్ల ఉల్లంఘన బిల్డింగ్ రెగ్యులేషన్ యాక్ట్, టౌన్ ప్లానింగ్ నిబంధనలు, జిహెచచవతీతీచంసీ చట్టంలోని అనేక సెక్షన్లను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా, బాధ్యులపై చర్యలు లేకపోవడం టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై అనుమానాలను మరింత బలపరుస్తోంది. ఇది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాకుండా, ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే అంశమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయిన జోనల్ కమిషనర్ రవి కిరణ్, జిహెచచవతీతీచంసి కమిషనర్ పట్టించుకోకపోవడం వాళ్ళ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం గా మారుతుంది.

### ఎవరి కోసం మున్సిపల్ చట్టాలు.?

సాధారణ ప్రజలు చిన్న తప్పు చేసినా జరిమానాలు, నోటీసులు వెంటనే వస్తున్నాయి. ఆగ మేఘాల మీద కూల్చివేతలు చేస్తారు. కానీ భారీ అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం అధికారులు మౌనం పాటించడం వెనుక అసలు కారణం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. భారీ అక్రమ నిర్మాణదారులు లంచాలు ఇస్తారు కాబట్టి వాళ్లకు చట్టాలు వర్తించవు. మున్సిపల్ శాఖలో ఉన్న చట్టాలు సామాన్యుల కోసమా.? లేక అధికారులకు, రాజకీయ నేతలకు మినహాయింపుల కోసమా.? అన్న సందేహం ప్రజల్లో బలపడుతోంది. ఇలా అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోవడం, అవినీతికి బాటలు వేసినట్లేనని విమర్శకులు అంటున్నారు. పాత బేగంపేట సర్కిల్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలపై తక్షణమే ఉన్నత స్థాయి విజిలెన్స్ విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పాత బేగంపేట సర్కిల్ పరిధి అక్రమాలకు కేంద్రంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైన ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖ స్పందించి, చట్టాల అమలులో నిజాయితీ చూపుతుందా.? లేదా అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న భారీ అవినీతికి మరింత సహకారం అందిస్తుందా.?అన్నది వేచి చూడాల్సిందే.

## యాదాద్రిలో మంత్రి

# కోమటిరెడ్డి పూజలు



**యాదాద్రి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ తో కలిసి స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక, ఆశీర్వచనాలు వేద పండితులు అందచేసారు. అంతకు ముందు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు స్వాగతం పలికారు.

## అమెరికాకు దిగుమతి అయ్యే వైన్, షాంపైన్‌లపై

# 200 శాతం టారిఫ్‌లు విధిస్తాం

**- ఫ్రాన్స్‌కు ట్రంప్ బెదిరింపులు**



**న్యూ డిల్లీ (ప్రశ్న న్యూస్)** ఫ్రాన్స్ నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వైన్, షాంపైన్‌లపై ఏకంగా 200 శాతం టారిఫ్ విధిస్తానని బెదిరింపులకు దిగారు. అప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ఖచ్చితంగా దారికి వస్తాడని, బోర్డ్ ఆఫ్ పీస్ లో చేరుతాడని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు చేశారు. అంతేకాదు గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన మాక్రాన్ నుంచి తనకు వచ్చిన ఓ ప్రైవేట్ సందేశాన్ని కూడా ట్రంప్ ట్రూత్ పోస్టులో పంచుకున్నారు.గాజాలో కొనసాగుతున్న సంఘర్షణకు ముగింపు పలకడం, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా అమెరికా 'బోర్డ్ ఆఫ్ పీస్'ను ఏర్పాటు చేసింది. గాజాలో పరిస్థితిని పర్యవేక్షించడం, మానవతా సహాయం, పునర్నిర్మాణం, సంఘర్షణ నివారణకు సంబంధించిన చర్యలను ఈ బోర్డు సమన్వయం చేస్తుంది. ఇందులో చేరాలని భారత్ సహా పలు దేశాలకు ట్రంప్ ఆఫర్ చేశారు. అయితే ఈ ప్రతిపాదనపై భారత్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. భారత్ ఈ చొరవలో భాగమైతే, పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియలో తన పాత్ర మరింత బలోపేతం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఈ బోర్డులో చేరేందుకు ఫ్రాన్స్ విముఖత వ్యక్తం చేసి.. ట్రంప్ ఆగ్రహానికి గురవుతోంది.

## తెలంగాణలో ఒకేసారి

# రెండు గిరిజన జాతరలు

**భక్తులతో కళకళలాడుతున్న మేడారం, కేస్లాపూర్**






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రెండు మహా జాతరలు ఒకేసారి జరుగుతుండటం విశేషం.

వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో రాష్ట్రం భక్తి శ్రద్ధలతో వెల్లివిరుస్తోంది.ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం జాతర జరగనుండగా, ఇప్పటికే 10 రోజుల ముందుగానే సందడి మొదలైంది. దేశం

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

# మాకొద్దు కంటోన్మెంట్

# రిలే దీక్షలో: శ్రీగణేష్








**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచచవతీతీచంసి లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్.రాజీవ్ రహదారి పై ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్ష వేదికలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పలు కాలనీ అధ్యక్షులు, మత పెద్దలు ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచచవతీతీచంసి లో విలీనం చేయాలన్న ఏకైక లక్ష్యంతో తాము రిలే నిరాహార దీక్షలకు దిగిన్నట్లు తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి, ప్రజల మేలు కోసం విలీనం చేయడమే సమంజసమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి రాబోయే కార్పొరేషన్ ఎన్నికలతో పాటే వీటిని నిర్వహించే విధంగా ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా కంటోన్మెంట్ బోర్డును గాలికి వదిలేసారని ఆరోపించారు.గతంలో అధికారంలో ఉన్న బిఅరచవతీతీచస్ పార్టీ ప్రజల ఓట్లు తొలగించినప్పుడు ఏం చేయలేకపోయిందని, కంటోన్మెంట్ ప్రజలకు గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు.గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆరచవతీతీచస్ సికింద్రాబాద్ ను కార్పొరేషన్ ఏర్పాటు చేయలేక పోయిందని,ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ కార్పొరేషన్ గురించి స్పష్టత ఇచ్చారన్నారు.సికింద్రాబాద్ పేరు తీసేస్తున్నారన్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్. బిఆరచవతీతీచస్ నాయకులు కొత్త నాటకాలకు తెర లేపారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.అలాగే మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతు రావు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న "రిలే నిరాహారదీక్ష "వేదికకు చేరుకొని సంఘీభావం తెలిపారు. అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు గత కొన్నేళ్లుగా కాలం చెల్లిన చట్టాలతో పరిపాలన చేస్తున్న రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు తీరును స్థానికులు విసిగిపోయారని,అందుకే కేవలం "సికింద్రాబాద్ కంటోన్మెంట్"విలీనమే పరిష్కారం అన్నారు.అలాగేత్వరలో కంటోన్మెంట్ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయి.ఉదయం 10:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:గంటల తరువాత స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి నిమ్మ రసం ఇచ్చి రేపటికి వాయిదా వేశారు.ఇలానే ప్రతి రోజూ రిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.బోర్డు పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షను జయప్రదం చేశారు.ఎమ్మెల్యే శ్రీ గణేష్..కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయ్యేంతవరకు నా పోరాటం ఆగదు.రిలే నిరహార దీక్ష ప్రారంభం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయకుండా అడ్డుపడుతుందన్నారు.గత ఆరేళ్ల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ సభ్యులతో కంటోన్మెంట్ ప్రజలపై పెత్తనం చలాయిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కంటోన్మెంట్ ప్రజల హక్కులను కాలరాస్తున్న బిజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఉదయం 10 గంటలకు సర్వమత ప్రార్థనల అనంతరం దీక్షా శిబిరంలో నాయకులు, మేధావులు,కంటోన్మెంట్ శ్రేయోభిలాషులతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ రిలే నిరహార దీక్ష చేపట్టారు.మొదటిరోజు కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షులు వి.హన్మంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు,తెలంగాణ ఉద్యమకారుడు,గాయకుడు ఏపూరి సోమన్నలు దీక్షా స్థలికి విచ్చేసి తమ సంఘీభావం తెలిపారు.కంటోన్మెంట్ బోర్డు విలీనం అయ్యేంతవరకు శ్రీగణేష్ పోరాటానికి తమ అందండలతో పాటు పూర్తి మద్దతు కూడా ఉంటుందన్నారు.తనకు సంఘీభావం తెలిపిన నాయకులకు శ్రీగణేష్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమే ఏకైక మార్గం అన్నారు.నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి మోకాలడ్డువేస్తున్న బిజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా విలీనం చేసి తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలన్నారు.అలాగే కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి నిధులు రాక అభివృద్ధికి కుంటుపడుతున్న కంటోన్మెంట్ బోర్డు మాకెందుకుని ఆయన ప్రశ్నించారు.నగరం మొత్తం అభివృద్ధి చెందుతుంటే కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో 30 ఏళ్ళు వెనుకబడిన కంటోన్మెంట్ ప్రాంతంగా తీవ్రంగా నష్టపోయింది?.కంటోన్మెంట్ ప్రజల ఓట్లతో భారతీయ జనతా పార్టీ యంపీ ఈటెల రాజేందర్ కి నియోజకవర్గ ప్రజల మొర వినపడడం లేదా? యంపీ ఈటెల,కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విలీన ప్రక్రియను వెంటనే మొదలయ్యేలా చూడాలన్నారు.రాబోయే నగర పాలక ఎన్నికల లోపు కంటోన్మెంట్ బోర్డును విలీనం చేసి బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలి,6 ఏళ్ళ నుంచి ఎన్నికలు నిర్వహించకుండా,ప్రతీ సంవత్సరం గెజిట్ రూపంలో నామినేటెడ్ వ్యవస్థను కొనసాగిస్తూ ఇంకెన్నేళ్లు బిజేపీ పెద్దలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తారు?సర్వీస్ ఛార్జీలు కూడా ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వ పెత్తనం మాపై ఇంకెన్నాళ్ళు?2020 నుంచి చెబుతున్న విలీనం మాటను వెంటనే అమలు చేయాలి, కంటోన్మెంట్ కేంద్రం చేతిలో ఉంటే అభివృద్ధి గుండుసున్నానే ? కార్పోరేషన్ లో విలీనం అయితే అభివృద్ధి మిన్న?.అదిగాక స్థానిక ప్రజలపై చిరాస్థి కొనుగోలు విషయంలో అదనంగా 3.5% ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ ఫీజును కంటోన్మెంట్ ప్రజలు ఎందుకు చెల్లించాలి?విలీనం చేయకపోతే ఈ పోరాటం ఎంతవరకైనా వెళుతుందని హెచ్చరించారు.అవసరమైతే కంటోన్మెంట్ ప్రజలతో కలిసి ఢిల్లీలో "జంతర్ మంతర్" వద్ద ధర్నా చేసైనా సరే కేంద్ర ప్రభుత్వ పెద్దల కళ్ళు తెరిపిస్తాం.ప్రజల కనీస అవసరాలైన తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వంటి పనులు కూడా సరిగా నిర్వహించలేని కంటోన్మెంట్ బోర్డు మాకు వద్దే వద్దు అన్నారు.కంటోన్మెంట్ ప్రజలను కేంద్ర కబంద హస్తాల నుంచి విముక్తి కల్పించండి అంటూ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.కంటోన్మెంట్ బోర్డు విలీనం అయ్యేంతవరకు నా పోరాటం ఆగదని వేదికపై తనవాణిని వినిపించారు. కంటోన్మెంట్ ప్రజల పక్షాన, వారి ఆశీస్సులతో నా పోరాటం కొనసాగుతుందన్నారు.

### దీక్ష వేదిక పై పెద్దల క్యూ..

రిలే నిరహార దీక్షలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు,మేధావులు,కుల సంఘాలు,ఉద్యమకారులు పాల్గొని సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచు వికాస్ నాయకులు సంకీ రవిందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, రాజేష్ యాదవ్,మురళీ ముదిరాజ్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముప్పిడి గోపాల్,సంచారి పూరి కాలనీ అధ్యక్షులు ఎర్రబాబు,ఎయిర్ లైన్స్ కాలనీ అధ్యక్షులు, నర్సింహ్మా యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పొలిటికల్ మైలేజ్ కోసమ "రిలే నిరాహారదీక్షలు":నర్మదా. కంటోన్మెంట్ బోర్డు సివిల్ మెంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్మదా మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచచవతీతీచంసి లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేస్తున్న నిరాహార దీక్షలన్ని అవాస్తవమని భాజపా కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా ఎద్దేవా చేశారు.కంటోన్మెంట్ ప్రాంతాన్ని విలీనం చేసే అంశం కేంద్రం పరిధిలో ఉందని విలీన ప్రక్రియ పై కేంద్రం దృష్టి సారిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిరాహార దీక్షల పేరిట ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు.జిహెచచవతీతీచంసి లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని విలీనం చేసే విషయంలో ఎమ్మెల్యే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దీక్షలు చేయాల్సిన అవసరం లేదని ఆయనను కాపాడుకునే బాధ్యత కంటోన్మెంట్ పౌరునిగా తమ బాధ్యత అన్నారు.కంటోన్మెంట్లో ఉన్న మౌళిక సమస్యలు తాండవం ఆడుతున్న విషయం తెలిసి కూడా ఎమ్మెల్యే శ్రీ గణేష్ రిలే దీక్షలు అంటూ అటెన్షన్ డైవర్షన్ చేయడం సరికాదని, ప్రధానంగా నీటి సమస్య పై హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎదుట ధర్నాతోపాటు,రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన (టిపిటి)బకాయిల కోసం కలిసి నిరసన కార్యక్రమాలు చేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రజలను నయవంచనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కంటోన్మెంట్లో రాబోయే 6 నెలల్లో ఎన్నికలు కూడా జరిగే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు.అలాగే భాజపా సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పలు ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా ఐదు రోజులకు ఒకసారి పసి పిల్లలు "మూత్ర విసర్జన"చేస్తున్నట్లు చిన్నగా సరఫరా అవుతుందని ప్రజల నుంచి భారీ ఎత్తున వ్యతిరేక గళం వినిపిస్తున్న విషయం ఎమ్మెల్యే కి తెలియదా అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.అదిగాక

కంటోన్మెంట్ ప్రజల హక్కుల సాధనకై సమిష్టిగా ఉద్యమం చేద్దామని భానుక మల్లికార్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్,బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్తపేటలో ఉచిత వైద్య శిబిరం

### ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ



మంచిర్యాల, : జన్నారం మండలం కొత్తపేట గ్రామంలో ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు జ్వరం, బీపీ, షుగర్ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మారుతున్న వాతావరణంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. సర్పంచ్ దినేష్ నాయక్, ఉపసర్పంచ్ సుకదేవి, ఓఒఊఖ మౌనిక, ఓఖఊం ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి భీమ్రావ్, ఆశా వర్కర్ సుజాత పాల్గొన్నారు. గ్రామస్తులు వైద్య శిబిరంపై సంతోషం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అవగాహన

బెల్లంపల్లి, : ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్ ? అలైవ్ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మద్యం సేవించి నడపొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూజారి కుమారుడికి కాంగ్రెస్ నాయకుడి చేయూత

చెన్నూరు, : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ద్వారక గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ ధాత్త్రేయ స్వామి దేవాలయంలో పూజారిగా సేవలందిస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన అయ్యగారి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పూజారికి, స్థానిక నూతన యువ ఉపాసర్పంచ్ కస్తూరి వెంకటేష్ హారిక స్పందించి, గ్రామ వాట్సాప్ గ్రూప్ లో సహాయం కోరారు. సభ్యులు స్పందించి రూ.34,000 సేకరించి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం త్రిమూర్తి చేతుల మీదుగా మంగళవారం పూజారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పునఃప్రారంభం: గ్రామాభివృద్ధికి ఊతం

ఆసిఫాబాద్, : ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని డోడ్డీగూడ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం పనులు పునఃప్రారంభమయ్యాయి. సర్పంచ్ మాడవి నాగోరావు, ఉపసర్పంచ్ దుర్గం భీంరావ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాజీరావు, సీనియర్ మేటీలు మాడవి సోనేరావు, ఆత్రం అన్నారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు గ్రామంలో పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక సౌకర్యాల అభివృద్ధి లక్ష్యంగా సాగుతాయి. ఈ పనులు గ్రామస్తులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ మాడవి నాగోరావు మాట్లాడుతూ, "ఉపాధి హామీ పనులు గ్రామంలో బలమైన అభివృద్ధికి, నీటి వనరుల పరిరక్షణకు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కీలకంగా నిలుస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ద్వారా సామూహిక అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

## భాజపాలోకి వార్డు నెంబర్ 3 నాయకులు

సిర్పూర్, : కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డు నెంబర్ 3కి చెందిన పలువురు నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో సీనియర్ నాయకులు ముదిగొండ సాంబయ్య, చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్‌బాబు వారికి కాషాయ కండువాలు కప్పి స్వాగతం పలికారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్‌పై కాషాయ జెండా ఎగరేస్తామని చేరిన నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలు



వేములవాడ : మంగళవారం, వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో ఉదయం నుంచే సందడి నెలకొంది. భక్తులు అమ్మవారికి బోనాల నైవేద్యాలు, పసుపు కుంకుమలు సమర్పించి, అందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. మేడారం జాతర సందర్భంగా కూడా ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకోవడానికి వస్తున్నారు.

## కొండగట్టు అంజన్న క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

జగిత్యాల, : మంగళవారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల తాకిడి పెరిగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా ఘాట్ రోడ్డుపై వాహనాలు కాసేపు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆలయంలో ఏర్పాట్లను ఈవో శ్రీకాంతరావు పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదం.. కెనాల్ లో బోల్తాపడ్డ క్వాలిస్ వాహనం

కోరుట్ల, : కొండగట్టు అంజన్న దర్శనానికి వెళ్తుండగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ కళాశాల సమీపంలో క్వాలిస్ వాహనం కెనాల్‌లో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు, ఐదుగురు మహిళలతో సహా మొత్తం 12 మందికి గాయాలయ్యాయి. బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలానికి చెందిన గాయపడిన వారిని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, కొండగట్టు ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు.

## ఇది రాజకీయ యాత్ర కాదు
# సంకల్ప యాత్ర



షాద్‌నగర్ నుంచి తిరుమలకు 'సంకల్ప యాత్ర' ప్రారంభించారు బండ్ల గణేశ్. "సంకల్ప యాత్ర.. ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కుకున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు రుణం తీర్చుకోవడానికి చేస్తున్న యాత్ర' అని క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సంకల్ప యాత్ర.. ఇది రాజకీయ యాత్ర కాదు. దైవ సంకల్పం. దేవుడికి మొక్కుకున్న మొక్కు. దేవుడు నా కోరిక తీర్చినందుకు ఆయన రుణం తీర్చుకోవడానికి చేస్తున్న యాత్ర. ఇది రాజకీయ యాత్ర కాదు. ఆ రోజు టీవీలో చంద్రబాబు అరెస్ట్ వార్త చూడగానే షాక్‌కి గురయ్యాను. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు గారు. అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేయడమేంటని ఆశ్చర్యపోయాను. గుంటూరుకు తీసుకొచ్చి బెయిల్ ఇస్తారనుకున్నాను. రాజమండ్రి జైలుకు పంపించారు. రోజులు గడిచేకొద్దీ నాకు టెన్షన్ మొదలైంది. జైల్లో చంద్రబాబు గారికి ఏమన్నా అవుతుందా అనే భయమేసింది. ప్రతిక్షణం ఆయన ఎప్పుడు బయటకు వస్తారా అని ఎదురుచూశాను. కోర్టు వాయిదా ఉన్నప్పుడల్లా నేను సుప్రీంకోర్టుకు వెళ్లాను. చంద్రబాబుకు బెయిల్ వచ్చిందనే వార్త మొదట వినడానికే దిల్లీ వెళ్లి కూర్చునేవాడిని. జైలు నుంచి ఆయన తిరిగివస్తే నా గడప నుంచి వెంకన్న గడపకు పాదయాత్రగా వస్తానని ఏడుకొండలవాడిని మొక్కుకున్నా. దేవుడి ఆశీస్సులతో 52 రోజుల తర్వాత మహానేత చంద్రబాబు నాయుడు గారు తెలుగు వాడి గర్వం లాగా తెలుగు వాడి తేజస్సు లాగా బయటకు వస్తుంటే ఆయన్ని చూసిన ఉత్సాహం ఎనలేని ఆనందాన్ని ఇచ్చింది. ఆయన లాంటి వ్యక్తి తెలుగు జాతికి కావాలని మొక్కుకుని ఆ మొక్కు తీర్చుకోడానికి ఈరోజు పాదయాత్ర చేస్తున్నాను.



# 'చీన్ టపాక్ డుం డుం'.. చీరకట్టులో మెరిసిన సమంత


'శుభం' ఫేమ్ గవిరెడ్డి శ్రీను హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'చీన్ టపాక్ డుం డుం'.. అధికారికంగా పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది.అమెజాన్ ప్రైమ్ హిట్ సిరీస్‌ల కుమారి శ్రీమతి, శుభం ద్వారా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రచయిత-నటుడు గవిరెడ్డి శ్రీను కెరీర్‌లో కొత్త అధ్యాయానికి ఈ మూవీ శ్రీకారం చుట్టింది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్టార్ హీరోయిన్ సమంత, దర్శకులు మల్లిడి వశిష్ఠ, గోపిచంద్ మలినేని, నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి తదితరులు హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు సన్నివేశానికి సమంత క్లాప్ కొట్టారు.గోపిచంద్ మలినేని తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. మల్లిడి వశిష్ఠ కెమెరా ఆన్ చేశారు. నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందజేసి చిత్రానికి శుభారంభం పలికారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి నిర్మిస్తున్నారు. ఆయన సంస్థ విలేజ్ టాకీస్‌లో తెరకెక్కిస్తున్న ప్రథమ చిత్రం ఇదే కావడం విశేషం. 'చీన్ టపాక్ డుం డుం' చిత్రానికి వై.ఎన్. లోహిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తున్నారు.

## నవీన్ పొలిశెట్టి
# రికార్డుల మోత



మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి.. తాజా సంచలన విజయం 'అనగనగా ఒక రాజు'తో మరో స్థాయికి చేరుకున్నారు.ఈ చిత్రం నవీన్ పొలిశెట్టి కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100.2 కోట్ల గ్రాస్‌ను సాధించి.. బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తోంది. థియేటర్లలో ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ.. ఈ సంక్రాంతి పండుగను మరింత వైభవంగా మార్చింది. సంక్రాంతికి తీవ్ర పోటీ నెలకున్నప్పటికీ.. కేవలం నాలుగు రోజుల్లోనే అన్ని ప్రాంతాల డిస్ట్రిబ్యూటర్లు బ్రేక్ ఈవెన్ చేరుకోవడం అరుదైన ఘనత. కాగా ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమా మరో మైలురాయిని నమోదు చేసింది. యూఎస్‌లో నవీన్ పొలిశెట్టి వరుసగా మూడు సినిమాలతో వి1 మిలియన్‌కు పైగా వసూళ్లను సాధించిన ఘనతను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ అసాధారణమైన బలం చూపిస్తూ సంచలన వసూళ్లతో దూసుకుపోతోంది 'అనగనగా ఒక రాజు'.

## అక్షయ్ కుమార్
# వాహనానికి ప్రమాదం



బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ వాహనానికి సోమవారం రాత్రి భారీ ప్రమాదం జరిగింది. అక్షయ్ కుమార్, ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా విదేశీ పర్యటన నుంచి తిరిగి వస్తుండగా...కాన్వాయ్‌లోని ఒక ఎస్కార్ట్ వాహనానికి ముంబై జుహూ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఒక మెర్సిడెస్ కారు ముందు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది. ఆ ఆటో అదుపు తప్పి రోడ్డుకు అవతలివైపు ప్రయాణిస్తున్న అక్షయ్ ఎస్కార్ట్ కారును ఢీకొనడంతో, ఆ వాహనం రోడ్డుపై పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతినగా, ఆటో డ్రైవర్‌తో పాటు ఒక ప్రయాణికుడికి గాయాలయ్యాయి. వారిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. అక్షయ్, ట్వింకిల్ ప్రయాణిస్తున్న మరో వాహనంకు కూడా స్వల్పంగా దెబ్బ తగిలినప్పటికీ.. వారిద్దరూ సురక్షితంగా ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కాగా అక్షయ్ కుటుంబం సురక్షితంగా ఉండటంతో ఆయన అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

## 'శుభకృత్ నామ సంవత్సరం'
### అద్భుతమైన కంటెంట్ ఉన్న సినిమా



నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'శుభకృత్ నామ సంవత్సరం'. ఎస్ఎస్ సజ్జన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్వి పిక్చర్స్, అవిష్క డ్రీ ప్రొడక్షన్ బ్యానర్స్ పై డిఆర్ విశ్వనాథ్ నాయక్ నిర్మిస్తున్నారు.ఈ చిత్రం గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. గ్లిమ్స్ లాంచ్ ఈవెంట్లో నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. 'ఈ వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. మా కుటుంబంలో సగమైన ఫ్యాన్స్ కి పేరుపేరునా కృతజ్ఞతలు. మా కుటుంబంలో ఏదైనా సరే మాతో వచ్చి నిలబడే ఫ్యాన్స్ ని కృష్ణ గారు మాకు ఇచ్చి వెళ్లారు. రామోజీరావు గారు జంద్యాల గారు నాకు ఒక ఫ్యామిలీ. వాళ్ళు వెళ్లిపోయిన తర్వాత చాలా డిప్రెషన్ ఫీల్ అయ్యాను. ఆ తర్వాత శ్రీ విష్ణు, రామ్ అబ్బరాజు మరో ఫ్యామిలీ లాగా వచ్చారు. నాకోసం ఒక క్యారెక్టర్ రాయడం అనేది నాకు ఎంతో బలాన్ని ఇస్తుంది. శ్రీ విష్ణు మై హీరో. మహేష్ తర్వాత అంత మంచి షటిల్ గా ఉండే టైమింగ్ తనలో చూశాను. క్యారెక్టర్ ఆర్టిస్టుగా అద్భుతంగా ముందుకు వెళ్తున్న కొద్దీ లీడ్ రోల్స్ కూడా మొదలయ్యాయి. అయితే నేను ప్రతిదీ క్యారెక్టర్ గానే చూస్తాను. నాకు అద్భుతమైన క్యారెక్టర్స్ ఇచ్చిన ప్రతి డైరెక్టర్ కి పేరున కృతజ్ఞతలు. తెలుగు కన్నడ సిస్టర్ లాంగ్వేజ్. ఒకటే లిపి ఉంటుంది. కల్చర్ దగ్గరగా ఉంటుంది. శుభకృత్ నామ సంవత్సరం కథ చాలా నచ్చింది. అద్భుతమైన కంటెంట్ ఉన్న సినిమా. ఇది డ్రామా సస్పెన్స్ ట్రావెల్ అన్ని అద్భుతంగా ఉంటాయి. చాలా వేరియేషన్స్ ఉన్న సినిమా. తెలుగు కన్నడలో చాలా మంచి స్టార్ కాస్ట్ తో వస్తున్న సినిమా ఈ టైటిల్ వినగానే అందరూ చాలా పాజిటివ్ గా ఉంది అంటున్నారు. అద్భుతమైన విజయం సాధించే అన్ని అర్హతలు ఈ సినిమాకు ఉన్నాయి.

# ఇళయరాజాకు పద్మపాణి పురస్కారం



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాను పద్మపాణి పురస్కారం వరించింది. ఈ విషయాన్ని అజంతా ఎల్లోరా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఎఐఎఫ్ఎఫ్) నిర్వాహకులు ఇన్‌స్టా వేదికగా వెల్లడించారు. ఈ అవార్డుని ఉత్సవ ప్రారంభోత్సవంలో జాతీయ, అంతర్జాతీయ కళాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సినీ ప్రియుల సమక్షంలో ఆయనకు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు ఇటీవల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చలనచిత్రోత్సవం జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో జరగనుంది. పద్మపాణి జ్ఞాపికతోపాటు ఆయనకు గౌరవ పత్రం, రూ.2లక్షల నగదుని ప్రదానం చేస్తారు. గతంలో ఈ అవార్డును అందుకున్న వారిలో గీత రచయిత జావేద్ అక్తర్, ప్రముఖ దర్శక-రచయిత సాయి పరంజ్‌పే, నటుడు ఓం పురి తదితరులు ఉన్నారు.

## విజయ్ మూవీ చూడాలని
# ఆసక్తిగా ఉంది



'గతంలో విజయ్‌తో సినిమా తీయాలని చాలా ప్రయత్నించా. కానీ కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేద"ని అన్నారు దర్శకురాలు సుధా కొంగర. ఇటీవలే ఆమె తెరకెక్కించిన 'పరాశక్తి' థియేటర్లలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుధా కొంగర.. 'జన నాయగన్' సినిమా గురించి మాట్లాడారు. "నేను విజయ్ అభిమానుల్లో మొదటి వరుసలో ఉంటాను. ఈ విషయం ఆయనకు కూడా తెలుసు. విజయ్ నటించిన 'జన నాయగన్' మా 'పరాశక్తి'తో పాటు విడుదల కావాల్సి ఉంది. మా సినిమా ఆడియో విడుదల వేడుకలోనూ నేను దీని గురించి మాట్లాడాను. కావాలంటే 'పరాశక్తి'ని 200 సార్లు చూస్తాను కానీ విజయ్ నటించిన 'జననాయగన్'కు మాత్రం మొదటి రోజు మొదటి షోకే వెళ్తానని స్టేజ్ మీదనే చెప్పా. దాని విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రిలీజ్‌కు కొన్ని గంటల ముందు సెన్సార్ కారణంగా వాయిదా పడింది. అలా ఏ సినిమాకీ జరగకూడదు. ఆయన చిత్రంతో పోటీపడాలని మేం ఎప్పుడూ అనుకోలేదు. దేశంలోనే అతి పెద్ద స్టార్‌తో మేం ఎలా పోటీ పడతాం..? అలా ఎవరూ చేయరు. మా 'పరాశక్తి'కి పండగ తేదీ అవసరం అంతే" అని చెప్పారు.

## బోల్డ్ షోతో రెచ్చిపోయిన
# యంగ్ బ్యూటీ



యంగ్ హీరోయిన్ రాశీ ఖన్నా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఇటీవల ఈ చిన్నది స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' మూవీలో నటించి మెప్పించింది. థియేటర్లలో రిలీజ్ అయిన ఈ చిత్రం ఓకే ఓకే అనిపించుకున్నప్పటికీ ఈ భామ యాక్టింగ్‌కు మాత్రం ఫుల్ మార్కులే పడ్డాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' మూవీలో నటిస్తోంది. దీనికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్రమంలో ఈ చిన్నదాని పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా రాశీ ఖన్నా తన ఇన్‌స్టా లో కొన్ని బోల్డ్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ అవుట్ ఫిట్‌లో అదరహో అనిపించింది. చెస్ట్ పార్ట్ కనిపించేలా ఫొటోస్ దిగింది. ఇక వాటికి.. 'లైట్లు తిరిగి వెలిగాయి' అనే క్యాప్షన్ రాసుకొస్తూ బ్లాక్ హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు క్యూట్, స్టన్నింగ్, సెక్సీ, లెజెండ్స్ ఫోకస్ ఆన్ గోల్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ ముద్దుగుమ్మ మత్తెక్కించే ఫొటోలను మీరు కూడా ఓసారి చూసేయండి.